మంగళవారం 9 జూలై 2024
https://www.telugudesam.org



# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

**ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయం**
- మంత్రి డోలా స్పష్టీకరణ
- సచివాలయంలో ప్రజల నుంచి వినతుల స్వీకరణ

5

**టెట్ షెడ్యూల్లో మార్పులు**
అక్టోబర్ 3 నుంచి పరీక్షలు

8




# ఇసుక ఉచితం!

- విధివిధానాలు ఖరారు
- జీవో విడుదల చేసిన ప్రభుత్వం
- రాష్ట్రవ్యాప్తంగా అమల్లోకి ఉచిత ఇసుక విధానం
- ప్రజలకు ఇసుకను అందుబాటులోకి తేవడమే లక్ష్యంగా మార్గదర్శకాలు
- కలెక్టర్ ఛైర్మన్‌గా జిల్లాస్థాయి కమిటీల ఏర్పాటు
- ప్రస్తుతం స్టాక్ పాయింట్లలో 49 లక్షల మెట్రిక్ టన్నుల ఇసుక

2

## ఇసుకాసురుడు జగన్!

నదీగర్భాలను గుల్లచేసి ఇసుకాసురుడు జగన్‌రెడ్డి ఇసుకలో చేసిన దోపిడీ రూ.50 వేల కోట్ల పై మాటే. అనుమతులు లేకుండా, తమతో అంటకాగిన కొందరు అధికారులు ఇచ్చిన తప్పుడు నివేదికలతో కోర్టుల కళ్లకు గంతలు కట్టి ఐదేళ్లపాటు అడ్డగోలు ఇసుక తవ్వకాలతో విచ్చలవిడిగా దోచుకున్నారు. బినామీ సంస్థలను అడ్డం పెట్టుకుని, ఇసుక దందా మొత్తం కేంద్రీకృతం చేసి తాడేపల్లి ప్యాలెస్‌కు నిధుల మూటలు మళ్లించుకున్నారు. ఇసుక ధరలు ఎక్కడా లేని విధంగా పెంచేసి 40 లక్షల మంది భవన నిర్మాణ కార్మికుల ఉసురు పోసుకున్నారు.

ఫొటో ఫీచర్..
10,11,12,13 లో..

## పొలిటికల్ పెన్‌కౌంటర్



ఇద్దరు సీఎంల భేటీలో చాలా ప్రశ్నలకు సమాధానాలు రాలేదు. అసలు సమావేశం ఎందుకు ఏర్పాటు చేశారో వివరణ ఇవ్వలేదు. రెండు రాష్ట్రాలు రెండు కళ్లు అంటే అర్థమేంటి? తెలంగాణ డిమాండ్లను చంద్రబాబు అంగీకరించినట్టా? నాగార్జునసాగర్లో ఎన్నో ఇష్యూస్ ఉన్నాయి. దాని మీద చంద్రబాబు ఎందుకు మాట్లాడలేదు?.

అనుచితాల అంబటికి
ప్రశ్నలెన్నో ఉదయించె!
సీఎంల భేటీపై
రాద్ధాంతం కురిపించె!!

తాడేపల్లి శిబిరానికి
అంత సీను లేదిక!
బురదజల్లు వేషాలిక
మాను–ద్వార పాలికా!!

ఐదేళ్లుగా ఫ్యానుపార్టీ
పాలనంత రహస్యం!
తిరిగి వాళ్లె ప్రశ్నిస్తే..
లోకమంత విస్మయం!

అప్యాయత, అనుబంధం
అనుభవమే లేదు నీకు..
రెండు కళ్ల భావానికి
విషపు రంగు పులమకు!

-మహాదేవ

## నాకు ఛాలెంజ్‌లంటే ఇష్టం!



- సింపుల్ గవర్నమెంట్ - ఎఫెక్టివ్ గవర్నెన్స్ మా విధానం
- ప్రతిభావంతులైన దివ్యాంగ విద్యార్థుల అభినందన సభలో మంత్రి లోకేష్
- మిమ్మల్ని కలవడం చాలా సంతోషంగా ఉంది
- ఏడాదిలో దేశం మొత్తం ఆంధ్రప్రదేశ్ వైపు చూసేలా అభివృద్ధి
- కేజీ నుంచి పీజీ వరకు విద్యావ్యవస్థలో సంస్కరణలు
- సీట్లు సాధించిన 25 మంది విద్యార్థులకు ల్యాప్ ట్యాప్‌లు బహూకరించిన లోకేష్

- వివరాలు 3 లో..

## పర్యావరణ హితంగా గణేష్ ఉత్సవాలు

- వినాయక చవితికి మట్టి ప్రతిమలను పూజించాలి
- ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ పిలుపు

5 లో

## పోలవరం పూర్తికి కేంద్రం సహకారం

- మంత్రి సత్యకుమార్

5 లో

## విద్యాశాఖకు సరైన వ్యక్తి మంత్రిగా వచ్చాడు!



- మా బిడ్డల భవిష్యత్తు కాపాడారంటూ తల్లిదండ్రుల భావోద్వేగం
- మంత్రి లోకేష్‌కు ఆనందభాష్పాలతో విద్యార్థుల కృతజ్ఞతలు

4

## సామాన్యులకు అండగా లోకేష్ 'ప్రజాదర్బార్'

- నూతన ప్రభుత్వంలో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి
- 13వ రోజు విన్నపాల వెల్లువ



- పూర్తి కథనం 7లో..

## ఇసుక అక్రమ నిల్వలపై విచారణకు స్పీకర్ అయ్యన్న ఆదేశం



8 లో

## టీటీడీలో గత ప్రభుత్వ దోపిడీపై విచారణ జరిపించాలి

- మాజీ ఈవో ధర్మారెడ్డి, భూమన అక్రమాలు వెలికితీయాలి
- ఇష్టానుసారంగా నిధులను పక్కదారి పట్టించారు
- ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి టీడీపీ నేతల ఫిర్యాదు

8



## నదుల అనుసంధానం రూపకర్త చంద్రబాబు

ఆయన ముందుచూపునకు నిదర్శనం పట్టిసీమ: మంత్రి నిమ్మల

9 లో



చైతన్యరథం



# ఇసుక ఉచితం!

- విధివిధానాలు ఖరారు
- జీవో విడుదల చేసిన ప్రభుత్వం
- రాష్ట్రవ్యాప్తంగా అమల్లోకి ఉచిత ఇసుక విధానం
- ప్రజలకు ఇసుకను అందుబాటులోకి తేవడమే లక్ష్యంగా మార్గదర్శకాలు
- కలెక్టర్ చైర్మన్‌గా జిల్లాస్థాయి కమిటీల ఏర్పాటు
- ప్రస్తుతం స్టాక్ పాయింట్లలో 49 లక్షల మెట్రిక్ టన్నుల ఇసుక

అమరావతి(చైతన్యరథం): వైఎస్సార్సీపీ ప్రభుత్వం అమలు చేసిన 2019, 2021 ఇసుక విధానాలను రద్దు చేస్తూ కూటమి ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. గత ప్రభుత్వం అమలు చేసిన రెండు ఇసుక పాలసీలను రద్దు చేస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ఉచిత ఇసుకపై విధి విధానాలు ఖరారు చేస్తూ జీవో నెం 43 విడుదల చేసింది. 2024- కొత్త ఇసుక విధానాన్ని రూపొందించేంత వరకు అమల్లో ఉండేలా మార్గదర్శకాలు జారీ చేసింది. రాష్ట్ర ఖజానా కు ఆదాయం లేకుండా ఇసుక సరఫరా జరపాలని ఉత్తర్వులు జారీ చేసింది. స్టాక్ పాయింట్లలో ఇప్పటికే నిల్వ ఉన్న ఇసుకను వినియోగదారులకు అందించనున్నారు.ఈ విధానంలో వినియోగదారులు ఇసుక కోసం ఎలాంటి రుసుములు చెల్లించాల్సిన అవసరం లేదు. లోడింగ్, రవాణా చార్జీలు, స్వల్ప మొత్తంలో నిర్వహణ ఖర్చులు, స్థానిక పన్నుల వరకు భరించాల్సి ఉంటుంది. రవాణా ఛార్జీలు వినియోగదారులు ఎంపిక చేసుకున్న వాహనం, దూరాన్నిబట్టి ఉంటాయి.

వినియోగదారులకు ఇసుకను అందుబాటులోకి తేవడమే లక్ష్యంగా ఇసుక సరఫరాపై మార్గదర్శకాలు విడుదల చేసింది. ఇసుక తవ్వకాల నిమిత్తం జిల్లా కలెక్టర్ చైర్మన్‌గా జిల్లా స్థాయి కమిటీల ఏర్పాటుకు అదేశాలు వెలువడ్డాయి.జిల్లా ఇసుక కమిటీల్లో ఆయా జిల్లాల ఎస్పీలు,జేసీలు సహా వివిధ శాఖలకు చెందిన జిల్లా స్థాయి అధికారులు ఉంటారు. జిల్లాల్లోని స్టాక్ పాయింట్లను స్వాధీనం చేసుకోవాలని జిల్లా ఇసుక కమిటీలను ప్రభుత్వం ఆదేశించింది. ప్రస్తుతం 49 లక్షల మెట్రిక్ టన్నుల మేర ఇసుక రాష్ట్రంలోని వివిధ స్టాక్ పాయింట్లలో అందుబాటులో ఉందని ప్రభుత్వం పేర్కొంది.

## డిజిటల్ విధానంలోనే చెల్లింపులు

రిజర్వాయర్లు, చెరువులు, ఇతర నీటి వనరుల్లో డి-సిల్టేషన్ ప్రక్రియకు ఆదేశించింది. డి-సిల్టేషన్ ప్రక్రియ ఎక్కడెక్కడ చేపట్టాలనే అంశాలపై జిల్లా స్థాయి కమిటీలు నిర్ణయం తీసుకోనున్నాయి. ఇసుక లోడింగ్, రవాణా ఛార్జీలను నిర్ధారించే బాధ్యతను కూడా జిల్లా కమిటీకి అప్పగించింది. స్టాక్ పాయింట్ల వద్ద లోడింగ్, రవాణా ఛార్జీల చెల్లింపులను కేవలం డిజిటల్ విధానం ద్వారా జరపాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. కొనుగోలుదారులు తీసుకున్న ఇసుకను తిరిగి విక్రయించినా ఇతర రాష్ట్రాలకు తరలించినా కఠిన చర్యలు ఉంటా యని హెచ్చరించింది. భవన నిర్మాణాలు మినహా ఉచిత ఇసుకను మరే ఇతర అవసరాలకు వినియోగించొద్దని స్పష్టం చేసింది. ఇసుక అక్రమ రవాణా చేసినా, ఫిల్లింగ్ చేసినా జరిమానాలను నిర్ధారిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఎలాంటి అవకతవకలకు పాల్పడినా కఠినంగా వ్యవహరిస్తామంటూ ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించింది.

## కార్మికుల హర్షం

మరోవైపు రాష్ట్ర వ్యాప్తంగా ఉచిత ఇసుక విధానం అమల్లోకి రావడంతో సోమవారమే లారీలు, ట్రాక్టర్లు ఇసుక రీచ్‌లకు క్యూ కట్టాయి. వ్యాపారులు, కొనుగోలు దారులతో ఇసుక స్టాక్ పాయింట్ల వద్ద కోలాహలం నెలకొంది. చాలా జిల్లాల్లో ఉచిత ఇసుక సరఫరాను మంత్రులు ప్రారంభించారు. ఉచిత ఇసుక విధానం ద్వారా 125 వరకు చేతివృత్తులకు ఊతం లభిస్తుంది. కార్మికులకు ఉపాధి లభించడంతోపాటు భవన నిర్మాణ రంగం పుంజుకుని, రియల్ ఎస్టేట్ వ్యాపారాలు కూడా అభివృద్ధి చెందుతాయని ఆయా వర్గాలు అంచనా వేస్తున్నాయి. దీంతో రాష్ట్రంలో పెట్టుబడులు రావడానికి కూడా అవకాశం ఉంటుందని భావిస్తున్నారు. ఉచిత ఇసుక విధానంతో భవన నిర్మాణ రంగం పూర్వవైభవం సంతరించుకుంటుందని, చేతినిండా పని దొరుకుతుందని కార్మికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ వేడుకలు చేసుకుంటున్నారు.

## భవననిర్మాణ రంగానికి ఊపిరి

ఏపీలో భవన నిర్మాణ రంగానికి ఊపిరి పోస్తూ.. చంద్రబాబు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై సర్వత్రా హర్షంవ్యక్తమవుతోంది.కూటమి సర్కారు వచ్చినవెంటనే రాష్ట్రంలో కీలకపథకాల విషయంలో దూకుడు ప్రదర్శిస్తోంది. బాధ్యతలు చేపట్టిన వెంటనే పోలవరంలో పర్యటించిన చంద్రబాబు, ప్రాజెక్ట్ నిర్మాణంలో ఏర్పడిన సమస్యలు తెలుసుకుని, వాటి పరి ష్కారానికి కేంద్రాన్ని ఒప్పించే దిశగా అడుగులు వేశారు. తర్వాత జగన్ పాలనతో విధ్వంసానికి గురైన రాజధాని అమరావతిపై దృష్టి సారించారు. రాజధాని నిర్మాణం ద్వారా రాష్ట్రానికి పెట్టుబడులుతీసుకువచ్చే దిశగా చంద్రబాబు నిర్ణయాలు తీసుకున్నారు.తర్వాత సంక్షేమ పథకాలపై దృష్టి పెట్టిన చంద్రబాబు సామాజిక పింఛన్‌ను రూ.1000 పెంచి, రూ.4000 చేశారు. దీనిని ఏప్రిల్ నుంచే అమలు చేస్తూ మూడు నెలల బకాయిలు కలిపి రూ.7000 మొత్తాన్ని అందచేశారు. ఈ నెల ఒకటో తేదీన రాష్ట్రవ్యాప్తంగా 65 లక్షల మంది సామాజిక పింఛన్ లబ్ధిదారులకు 4వేల కోట్లకు పైగా అందజేశారు. ఇక ఇప్పుడు తాజాగా మరో కీలక విషయంపై కూటమి ప్రభుత్వం దృష్టి పెట్టింది. రాష్ట్రవ్యాప్తంగా సోమవారం నుంచి ఉచితంగా ఇసుకను ఇచ్చే విధానాన్ని తీసుకువచ్చారు. తద్వారా రాష్ట్రవ్యాప్తంగా భవన నిర్మాణరంగం పుంజుకునేందుకు చర్యలు తీసుకున్నారు.

## జగన్ జమానాలో అడ్డగోలు దోపిడీ

చంద్రబాబు హయాంలో అమలైన ఉచిత ఇసుక విధానాన్ని జగన్ అధికారంలోకి రాగానే రద్దు చేసిన విషయం తెలిసిందే. కొన్ని నెలల పాటు ఇసుక అమ్మకాలు నిలిపివేసి 40 లక్షలకు పైగా ఉన్న భవన నిర్మాణ కార్మికుల పొట్టకొట్టారు. అంతేకాకుండా ప్రైవేటు కాంట్రాక్టులకు ఇసుక రీచ్‌లు అప్పజెప్పడం ద్వారా భారీ ఎత్తున దోపిడీకి పాల్పడ్డారు. కోర్టులను తప్పుదారి పట్టించి పర్యావరణ అనుమతులు లేకుండా అడ్డగోలు తవ్వకాలతో జగన్ రెడ్డి ఇసుకలోనే దాదాపు రూ.50 వేల కోట్లకు పైగా దోచుకున్నారు. అంతే కాకుండా ఇసుక ధరలు సామాన్యుడికి అందుబాటులో లేకుండా చేశారు. చంద్రబాబు హయాంలో ట్రాక్టర్ ఇసుక రూ.1200 ఉండగా, జగన్ జమానాలో రూ.6 వేలకు అమ్ముకున్నారు. లారీ ఇసుక చంద్రబాబు హయాంలో రూ. 5 వేలు ఉండగా, జగన్ పాలనలో రూ. 24 వేల వరకు అమ్మి జనాన్ని దోచుకున్నారు.

దీంతో అత్యంత కీలకమైన భవన నిర్మాణ రంగం కుదేలైన విషయం తెలిసిందే. అదే విధంగా కార్మికులు రోడ్డున పడ్డారు. అనేక మంది ఆత్మహత్యలు చేసుకున్నారు. ముఖ్యంగా రియల్ ఎస్టేట్ రంగం కూడా తీవ్రంగా దెబ్బతింది. తద్వారా ఉపాధి అవకాశాలు కోల్పోయారు. ఉద్యోగాలు కోల్పోయి అనేకమైన సమస్యలు కూడా ఎదురయ్యాయి. ఇప్పుడు చంద్రబాబు ఎన్నికలకు ముందు ప్రకటించినట్టుగా ఉచిత ఇసుక విధానాన్ని అమలు చేస్తున్నారు. దీనిలో భాగంగా వినియోగదారులకు ఉచితంగా ఇసుకను అందించనున్నారు. కేవలం రవాణా, లోడింగ్ చార్జీలు చెల్లిస్తే ఇసుకను ఉచితంగా ఇంటికి పంపించేలా మార్గదర్శకాలు జారీ చేశారు.

చైతన్యరథం



# నాకు ఛాలెంజ్‌లంటే ఇష్టం!

- సింపుల్ గవర్నమెంట్ - ఎఫెక్టివ్ గవర్నెన్స్ మా విధానం
- ప్రతిభావంతులైన దివ్యాంగ విద్యార్థుల అభినందన సభలో మంత్రి లోకేష్
- మిమ్మల్ని కలవడం చాలా సంతోషంగా ఉంది
- ఏడాదిలో దేశం మొత్తం ఆంధ్రప్రదేశ్ వైపు చూసేలా అభివృద్ధి చేస్తాం
- కేజీ నుంచి పీజీ వరకు విద్యావ్యవస్థలో సంస్కరణలు
- సీట్లు సాధించిన 25మంది విద్యార్థులకు ల్యాప్ ట్యాప్‌లు బహూకరించిన లోకేష్

అమరావతి(చైతన్యరథం): ఈ రోజు మిమ్మల్ని కలవడం నాకు చాలా సంతోషంగా ఉంది, మీరంతా ఛాంపియన్స్... హ్యాట్సాఫ్. జాతీయస్థాయిలో పేరున్న ఐఐటీ, ఎన్ఐటీల్లో సీటు తెచ్చుకోవటం అంత ఈజీ కాదు. దేవుడు పెట్టిన అన్ని పరీక్షల్లోనూ మీరు విజయం సాధించారు. ఇక మీకు తిరుగులేదని ప్రతిభావంతులైన దివ్యాంగ విద్యార్థులతో రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. మంత్రి లోకేష్ చొరవతో జీఓ 225 విడుదలైన కారణంగా జాతీయస్థాయి విద్యాసంస్థలైన ఐఐటీ, ఎన్ఐటీ, ట్రిపుల్ ఐటీ వంటి విద్యాసంస్థల్లో సీట్లు సాధించిన 25మంది విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపేందుకు సోమ వారం ఉండవల్లి నివాసానికి విచ్చేశారు. విద్యార్థులను పేరుపేరునా అభినందించిన మంత్రి లోకేష్ వారందరి కీ సొంత ఖర్చుతో ల్యాప్ ట్యాప్‌లను బహూకరించారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ.... దివ్యాంగ విద్యార్థుల సమస్య దృష్టికి వచ్చిన వెంటనే ఇంత స్పీడ్‌గా పనిచేసిన అధికారులందరినీ పేరుపేరునా అభినందనలు తెలిపారు. ఏడాదికి 5లక్షల ఉద్యోగాలు కల్పించడం, తద్వారా పేదరికం లేని ఆంధ్రప్రదేశ్ ఏర్పాటు చేయటం మాలక్ష్యం. కేజీ నుంచి పీజీ వరకు విద్యలో సంస్కరణలు తీసుకురావాలన్నది తమ ప్రభుత్వ ధ్యేయం అన్నారు.

## ఒక్కరికీ కూడా అన్యాయం జరగకూడదని చెప్పా

సింపుల్ గవర్నమెంట్ - ఎఫెక్టివ్ గవర్నెన్స్ మా విధానం. దానికి ఒక మీరంతా ఉదాహరణ. మీలో ఉన్న పృథ్వీ నాకు ఒక వాట్సాప్ మెసేజ్ పెట్టాడు. అన్ని అర్హతలు ఉన్నా చిన్న టెక్నికల్ సమస్య వల్ల ఐఐటీ, ఎన్ఐటీ ల్లో అడ్మిషన్ రిజెక్ట్ చేస్తున్నారు అని మెసేజ్ చేసాడు. సబ్జెక్ట్ నాకు కూడా కొత్త... ఇప్పుడిప్పుడే నేర్చుకుంటున్నాను. వెంటనే మా అధికారులను పిలిచి ఈ సమస్య గురించి వివరాలు అడిగి తెలుసుకున్నాను. మీరు ఏం చేస్తారో తెలియదు ఒక్క విద్యార్థికి కూడా అన్యాయం జరగకూడదు అని చెప్పాను. మా వాళ్ళు జేఈఈ అధికారులతో సంప్రదింపులు చేసారు. ప్రత్యేక జీఓ తీసుకురావాలి అని చెప్పారు. ఒక్క క్షణం ఆలస్యం లేకుండా జీఓ ఇచ్చాం. 25 మందికి ఐఐటీ, ఎన్ఐటీల్లో అడ్మిషన్ వచ్చింది. ఇటువంటి సమస్య మళ్లీ రాకుండా శాశ్వత పరిష్కారం చూడాలని అధికారులకు చెప్పానని లోకేష్ తెలిపారు.

## మీరంతా నాకు ఇన్‌స్పిరేషన్

ఇక్కడ ఉన్న మీ 25 మంది నాకు ఇన్‌స్పిరేషన్. నేను విద్యా శాఖ తీసుకున్నందుకు గర్వంగా ఫీల్ అవుతున్నాను. మీకు జీఓ ఇచ్చి 25 మందికి సీట్లు వచ్చాయి అని తెలిసిన రోజు హ్యాపీగా నిద్రపోయా. ఆ రోజు వరకూ ఈ సమస్య ఎలా పరిష్కారం చెయ్యాలనే విషయం మీదనే నా ఆలోచనలన్నీ చదువు కు ఉన్న గొప్పతనం నాకు బాగా తెలుసు. ఇంట్లో ఒక్కరు బాగా చదువుకొని మంచి ఉద్యోగంలోకి వెళ్తే ఆ తరువాత తరాలన్నీ అదే అనుసరిస్తాయి. ఆల్ ది బెస్ట్. మిమ్మల్ని చూసి ఎంతోమంది ఇన్‌స్పైర్ అవుతారు. మీకు ఏ సహాయం కావాలన్నా, గైడెన్స్ కావాలన్నా ఒక అన్నగా సహాయం చేస్తా. మీకు అందుబాటులో ఉంటా, ఏ ఇబ్బంది వచ్చినా ఒక్క వాట్సప్ మెసేజ్ పెడితే చాలు, వెంటనే స్పందిస్తానని లోకేష్ భరోసా ఇచ్చారు.

## ఏడాదిలో దేశం మొత్తం ఏపీ వైపు చూసేలా చేస్తాం

ఒక్క ఏడాది లో దేశం మొత్తం ఏపీ వైపు చూసేలా పనిచేస్తాం, పెట్టుబడులు తెస్తాం, ఉద్యోగాలిస్తాం, దేశంలో ఏపీని ముందు వరుసలో నిలుపుతాం. నేను అమెరికాలో చదువుకున్నా, ఐఐటీ, ఎన్ఐటీల్లో చదవాలన్నది నా కలగా ఉండేది. చదువు పూర్తయ్యాక భారత్‌లో వ్యాపారం చేయగలరా అని నా మిత్రులు అన్నారు, పట్టుదల ఉంటే ఏదైనా సాధ్యం. వృద్ధిలోకి వచ్చాక మీరు మరో 10 మంది జీవితాల్లో మార్పు తీసుకురండి. ఇంకా మరికొందరికి సమస్య ఉందని తెలిసింది. వారికి కూడా సాయం చేస్తాం. వెనుకాడేది లేదని లోకేష్ స్పష్టం చేశారు.

## నా బిడ్డకు వచ్చిన కష్టం మాదిరిగానే భావిస్తా

పృథ్వీ సత్యదేవ్ గత నెల 22న మెసేజ్ పెట్టిన వెంటనే కార్యదర్శి నుంచి అధికారులందరినీ అప్రమత్తం చేశాను. నా బిడ్డకు అనారోగ్యం వస్తే ఎంత కంగారు పడతానో మీ బాధను కూడా అలాగే భావించాను. బటన్ నొక్కితే దివ్యాంగుల సర్టిఫికెట్లు నేరుగా వచ్చేలా ఆరునెలల్లో ప్రక్షాళన చేస్తాం. ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటివి కూడా టైమ్ ప్రకారం వచ్చేలా చూస్తాం. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు బలోపేతం చేయాలి, గత ఏడాది ప్రభుత్వ పాఠశాలల్లో 50వేలమంది విద్యార్థులు తగ్గిపోయారు. మీ అందరి ఆశీస్సులతో ఐదేళ్లలో స్కూళ్లలో సమస్యలన్నీ పరిష్కరిస్తాం. మీ తల్లిదండ్రులు గర్వపడే విధంగా మంచిగా చదువుకోండి. నాకు దేవుడు అవకాశం ఇచ్చాడు, సాయం చేశాను. మీకు కూడా సాయం చేసే అవకాశం వచ్చినపుడు సాయపడాలని లోకేష్ హితవు పలికారు.

## పేదరికం లేని సమాజమే మా లక్ష్యం

ప్రజల జీవితాల్లో మార్పు తెచ్చి పేదరికం నుంచి ప్రజలను శాశ్వతంగా బయటకు తేవాలన్నదే మా ధ్యేయం. ఇది ప్రజల ప్రభుత్వం, మేమంతా ప్రజలకు అందుబాటులో ఉండి జవాబుదారీతనంతో ఉండాలి. స్టాన్‌ఫోర్డ్‌లో సీటు వచ్చినరోజు అమ్మ ముఖంలో చిరునవ్వు ఎప్పటికీ మర్చిపోలేను. ఇప్పుడు అలాగే మీ తల్లిదండ్రులు కూడా అంతే ఆనందంలో ఉన్నారు. మా శాఖలో అంతా గందరగోళంగా ఉంది, ఇప్పుడిప్పుడే అధ్యయనం చేస్తున్నా. సంక్షేమంతోపాటు విద్యతో ప్రజలను పేదరికం నుంచి దూరంచేయడమే లక్ష్యంగా పనిచేస్తాం. కేజీ టు పీజీ వరకు విద్యలో సమూల మార్పులు తెస్తాం. మీరంతా చదువు పూర్తయ్యాక మళ్లీ అమరావతివచ్చి సేవలందించాలి, ఉద్యోగాలు కల్పించే బాధ్యత నాది. రాష్ట్రాన్ని ట్రిలియన్ డాలర్ ఎకానమీగా మార్చడమే ప్రభుత్వ లక్ష్యం, ఆ దిశగా పనిచేస్తామని లోకేష్ ఉద్ఘాటించారు. విద్యార్థుల సమస్య పరిష్కారంలో వేగంగా పనిచేసిన విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్, నిధి మీనాలకు లోకేష్ ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## కావాలనే విద్యాశాఖ తీసుకున్నా

నేను విద్యా శాఖ తీసుకుంటున్నా అంటే మిత్రులు భయపెట్టారు. ఎన్నో సమస్యలు, ఇబ్బందులు ఉన్నాయి.. అలాంటి శాఖ తీసుకుంటే నువ్వు ఇబ్బంది పడతావు అని చెప్పారు. వాళ్లు నా మంచి కోరే చెప్పారు. కానీ నాకు ఛాలెంజ్ అంటే ఇష్టం. 2019లో మంగళగిరిలో ఓడిపోయా, గెలవాలనే పట్టుదలతో పనిచేశా. కాంప్లికేటెడ్ శాఖ ఎందుకని మిత్రులు సలహా ఇచ్చారు. స్టాన్‌ఫోర్డ్‌లో చదువుకున్న నేను విద్యా శాఖ తీసుకోవడానికి భయపడితే ఇక ఎవరు తీసుకుంటారు? ఒక ఛాలెంజ్ గా తీసుకొని పనిచేస్తున్నా. ఏళ్ల తరబడి ఉన్న సమస్యలను ఏడాదిలో పరిష్కరించాలనే లక్ష్యంతో పనిచేస్తున్నా. యువత ఎదుర్కొంటున్న సమస్యలను పాదయాత్రలో తెలుసుకున్నా. వారికి అండగా నిలిచేందుకే విద్యాశాఖ తీసుకున్నానని లోకేష్ చెప్పారు.





# విద్యాశాఖకు సరైన వ్యక్తి మంత్రిగా వచ్చాడు!

**మా బిడ్డల భవిష్యత్తు కాపాడారంటూ తల్లిదండ్రుల భావోద్వేగం - మంత్రి లోకేష్‌కు ఆనందభాష్పాలతో విద్యార్థుల కృతజ్ఞతలు**



అమరావతి(చైతన్యరథం): జాతీయ స్థాయి విద్యాసంస్థల్లో సీట్లు సాధించిన ప్రతిభావంతులైన దివ్యాంగ విద్యార్థులను మంత్రి లోకేష్ సోమవారం ఉండవల్లి నివాసంలో అభినందించారు. విద్యార్థినీ, విద్యార్థులు, వారి తల్లిదండ్రులను పేరుపేరునా పలకరించి వారి మనోభావాలను తెలుసుకున్నారు. మీరు చేసిన సాయానికి జీవితంలో రుణం తీర్చుకోలేమంటూ విద్యార్థులు ఆనంద భాష్పాలతో కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ.... మీకు అవకాశం వచ్చినపుడు మరో 10మందికి సాయం చేయాలని సూచించారు.

ఎస్ఎంఎస్ ద్వారా లోకేష్‌కు సమాచారం అందించిన పృథ్వీ సత్యదేవ్ తండ్రి జయరామ్ మాట్లాడుతూ... మంగళగిరిలో ప్రజాదర్బార్ జరుగుతుందని తెలుసుకుని మా సమస్య తెలియజేసేందుకు మీ వద్దకు వద్దామని అనుకున్నా. విద్యార్థుల సమస్యపై లోకేష్‌ని కలవాల్సిన పనిలేదు, ఎస్ఎంఎస్ చేస్తే చాలని స్నేహితులు చెప్పారు. మెసేజ్ చేసిన అర్థగంటలో స్పందన వచ్చింది, మా బిడ్డకు సీటు కేటాయింపుతో నోట మాటలు రాలేదు. మాకు వ్యవస్థపై నమ్మకం పెరిగింది. సరైన వ్యక్తి విద్యామంత్రిగా వచ్చాడని భావిస్తున్నామని భావోద్వేగానికి గురయ్యారు.

తేజిత తల్లి మాట్లాడుతూ.... రిజల్ట్ తర్వాత చాలా డిస్టబ్ అయ్యాం, మిమ్మల్ని కలిశాక మా బిడ్డ ముఖంలో ఆనందం చూశాం. మీకు రుణపడి ఉన్నాం, మీకు కృతజ్ఞతలు చెప్పడానికి మా వద్ద మాటలు లేవు. చిన్న విసుగుకూడా లేకుండా అధికారులు స్పందించారు. మేము ఈ రోజు ఆనందంగా ఉన్నామంటే మీరు అందించిన సహకారం, కృషే కారణం. మీరు చేసిన సాయాన్ని జీవితంలో మర్చిపోలేం. వికలాంగ విద్యార్థుల పెన్షన్‌ను తల్లిదండ్రులకు అందజేసేలా ఏర్పాట్లు చేయండి. సమస్య పరిష్కారంపై మాకు హైదరాబాద్ నుంచి కొంతమంది విద్యార్థులు కాల్ చేశారు. మేం గర్వంగా ఫీలయ్యామని అన్నారు.

పుంగనూరుకు చెందిన విద్యార్థి రక్షిత్ తండ్రి మాట్లాడుతూ...మా జీవితంలో కొత్త వెలుగులు నింపారని ఆనందం వ్యక్తంచేశారు. నిష్మిత తండ్రి మాట్లాడుతూ... సీటు వచ్చేవరకు మీ సిబ్బంది నిరంతరం ఫాలో అప్ చేస్తూనే ఉన్నారు. మీరు చేసిన సాయాన్ని జీవితంలో మర్చిపోలేమన్నారు. మోక్షశ్రీ తండ్రి మాట్లాడుతూ మీ దయ వల్ల పోయిందనుకున్న ఎన్ఐటీ సీటు రావడం మా అదృష్టంగా భావిస్తున్నామని చెప్పారు. గోకుల్ సాయి తండ్రి రామకృష్ణ మాట్లాడుతూ మీరు చేసిన సాయం జీవితాంతం గుర్తుంచుకుంటామని అంటూ కన్నీళ్ల పర్యంతమయ్యారు. శివభరద్వాజ్ నాయుడు తల్లి మాట్లాడుతూ... సీటు పోయిన రోజు మా బిడ్డ చాలా బాధపడ్డాడు. మా బిడ్డ భవిష్యత్తు కాపాడిన మీకు పాదాభివందనాలు అంటూ ఉద్వేగానికి గురయ్యారు. మహీధర్ రెడ్డి తండ్రి మాట్లాడుతూ... మా బిడ్డల భవిష్యత్తు కాపాడారు, వచ్చే ఏడాది ఇటువంటి సమస్య రాకుండా చూడండి. చాలామంది పిల్లలకు సదరం సర్టిఫికెట్లు కావాలంటే ఇబ్బందులు పడుతున్నారు, వెనువెంటనే సర్టిఫికెట్ ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఇంత త్వరగా ప్రభుత్వం స్పందిస్తుందని ఊహించలేదు. ఆగమేఘాలపై జీఓ తెచ్చి మా బిడ్డల భవిష్యత్తు కాపాడిన మీ సాయాన్ని జీవితంలో మర్చిపోలేమంటూ సంతోషం వ్యక్తంచేశారు.



































చైతన్యరథం

## పోలవరం పూర్తికి కేంద్రం సహకారం

- మంత్రి సత్యకుమార్ స్పష్టీకరణ



రాజమహేంద్రవరం: పోలవరం ప్రాజెక్టును సకాలంలో పూర్తి చేయడానికి కేంద్రప్రభుత్వ సహాయ సహకారాలు ఉంటాయని రాష్ట్ర వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ తెలిపారు. రాజమహేంద్రవరంలో సోమవారం బీజేపీ రాష్ట్రస్థాయి కార్యవర్గ సమావేశానికి హాజరైన మంత్రి మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర విభజన సందర్భంలో పోలవరం గురించి పోరాడింది బీజేపీనే అన్నారు. పోలవరాన్ని జాతీయ ప్రాజెక్ట్‌గా ప్రకటించి, వ్యయాన్ని 90 శాతం కేంద్రం, 10 శాతం రాష్ట్ర ప్రభుత్వం భరించేలా చేసింది బీజేపీ నాయకత్వమే. 2014లో ఏర్పడిన ఎన్డీఏ ప్రభుత్వం తొలి క్యాబినెట్ భేటీలోనే ముంపు మండలాలనే ఏపీలో విలీనం చేస్తూ నిర్ణయం తీసుకుంది. విభజన నేపథ్యంలో రాష్ట్రానికి జరిగిన అన్యాయాన్ని సరిచేయడం కోసం బీజేపీ పూర్తి సహకారం అందిస్తోంది. ఆంధ్రప్రదేశ్‌కు జీవనాడి అయిన పోలవరాన్ని అతి త్వరగా పూర్తి చేసే బాధ్యత తీసుకుంటామని ప్రధాని నరేంద్రమోదీ చెప్పారు. గత ప్రభుత్వ చేతగాని తనంతో పాటు, ప్రాజెక్టును ఆదాయ వనరుగా మార్చుకోవడం వల్ల డయాఫ్రం వాల్ దెబ్బతిన్న విషయం తెలిసిందే. దాన్ని ఎలా సరిచేయాలనే విషయంపై నిపుణులు అధ్యయనం చేస్తున్నారు. పోలవరం పూర్తి చేసేందుకు కృషి చేస్తాం. అమరావతిపై కూడా జగన్ వికృత రాక్షస క్రీడ నడిపించారు. ఏపీకి అమరావతి రాజధానిగా ఉండాలని బీజేపీ కోరుకుంటోంది. అమరావతి అవుటర్ రింగ్‌రోడ్డును రాష్ట్రంలోని గత ప్రభుత్వం విస్మరించినా కేంద్ర ప్రభుత్వం మళ్లీ ఆమోదం తెలిపింది. దీని నిర్మాణంతో కనెక్టివిటీ పెరిగి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరుగుతాయని సత్యకుమార్ అన్నారు.

## ఎమర్జెన్సీని తలపించిన జగన్ పాలన

- బీజేపీ ఏపీ అధ్యక్షురాలు, ఎంపీ పురందేశ్వరి మండిపాటు



రాజమహేంద్రవరం: వికసిత్ భారత్, ఆత్మనిర్భర్ భారత్‌కు ప్రజలు ఓటు వేశారని రాజమండ్రి ఎంపీ, బీజేపీ ఏపీ అధ్యక్షురాలు పురందేశ్వరి తెలిపారు. రాజమహేంద్రవరంలో సోమవారం నిర్వహించిన బీజేపీ రాష్ట్రస్థాయి కార్యవర్గ సమావేశంలో ఆమె మాట్లాడారు. ఎన్డీయే కూటమి విధానాలకు అనుకూలంగా ప్రజలు ఓటు వేశారన్నారు.ప్రపంచంలో ఐదో ఆర్థికశక్తిగా భారత్ ఎదగడం వల్లే అభివృద్ధి సాధ్యమైందని చెప్పారు. వైసీపీ పాలన ఏపీలో ఎమర్జెన్సీని తలపించిందని విమర్శించారు. జగన్ పాలనలో హిందూ దేవాలయాలపై దాడులు జరిగాయన్నారు. జగన్ సాగించిన విచ్చలవిడి దోపిడీని ప్రజలు గ్రహించి, ఎన్నికల్లో ఓడించారని తెలిపారు. బాధ్యతతో మెలుగుతూ ఏపీ అభివృద్ధికి సహకరిద్దామని ఎంపీ పురందేశ్వరి పిలుపు ఇచ్చారు. ఎన్నికల్లో ఎన్డీయే కూట మికి ప్రజలు బ్రహ్మరథం పట్టారన్నారు. 2019లో బీజేపీకి 23కోట్ల ఓట్లు వచ్చాయని.. 2024 ఎన్నికల్లో 24 కోట్ల ఓట్లు వచ్చాయని తెలిపారు. బీజేపీకి గత ఎన్నికల కంటే ఈ ఎన్నిక ల్లో ఓట్ల సంఖ్య పెరిగిందన్నారు. ప్రతిపక్షాల దుష్ప్రచారం వల్ల ఎంపీ సీట్ల సంఖ్య కొంచెం తగ్గిందన్నారు.రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌ను కాంగ్రెస్ అవమానించిందన్నారు. మోదీ ప్రభుత్వం రాజ్యాంగాన్ని గౌరవిస్తుందని స్పష్టం చేశారు.

సమావేశానికి హాజరైన కేంద్ర మంత్రి మురుగన్ మాట్లాడుతూ దేశాభివృద్ధి కోసమే ప్రదాని నరేంద్ర మోదీ ఎల్లప్పుడూ ఆలోచిస్తారని అన్నారు.మూడోసారి బాధ్యతలు చేపట్టాక పేదలకు 8 కోట్ల ఇళ్ల పథకంపై ప్రధాని మోదీ మొదటి సంతకం చేశారని చెప్పారు. రైతుల ఖాతాలకు రూ.20 వేల కోట్లను జమచేస్తూ రెండో సంతకం చేశారని గుర్తు చేశారు. ఎన్డీయే పాలనలో దేశం అద్భుత ప్రగతి సాధించిందని తెలిపారు.

బీజేపీ రాష్ట్రకార్యవర్గ సమావేశానికి బీజేపీ జాతీయప్రధాన కార్యదర్శి అరుణ్ సింగ్, కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ, రాష్ట్ర మంత్రి సత్యకుమార్, ఎంపీ సీఎం రమేష్, ఎమ్మెల్యేలు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, కామినేని శ్రీనివాస్, ఆదినారాయణరెడ్డి, విష్ణుకుమార్ రాజు,సుజనాచౌదరి, ఈశ్వరరావు, పార్థసారథి, బీజేపీ జాతీయ నాయకుడు సోము వీర్రాజు, తదితరులు హాజరయ్యారు.

# పర్యావరణ హితంగా గణేష్ ఉత్సవాలు

- వినాయక చవితికి మట్టి ప్రతిమలను పూజించాలి
- దేవాలయాల్లో తాటాకు బుట్టలు, ఆకులతో దోనేలు
- పిఠాపురం నియోజకవర్గంలో ఏర్పాట్లు చేయాలి
- ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ ఆదేశం

మంగళగిరి: ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ చేపట్టిన పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, పర్యావరణ, అటవీ, శాస్త్ర సాంకేతిక శాఖలపై వరుసగా సమీక్షలు చేస్తూ నిర్మాణాత్మకంగా సూచనలు చేస్తున్నారు. ఈ క్రమంలో స్వచ్ఛంద సంస్థలు, నిపుణులు, వివిధ వర్గాల ప్రజల నుంచి పలు సూచనలు ఆయన కార్యాలయానికి అందుతున్నాయి. ప్రకృతి వ్యవసాయ నిపుణుడు, పర్యావరణ ప్రేమికుడు విజయరామ్ సోమవారం మంగళగిరి నివాసంలో పవన్‌కళ్యాణ్‌ను కలిశారు. పర్యావరణానికి హాని చేయని విధంగా వస్తువుల వినియోగాన్ని పెంచేందుకు, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించేందుకు అవసరమైన సూచనలు చేశారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన గోవింద భోగ్, రత్న చోడి, మాప్పిళ్లై సాంబ తదితర బియ్యం రకాలను చూపించారు. ఈ సందర్భంగా పవన్‌కళ్యాణ్ స్పందిస్తూ "పర్యావరణహితమైన వస్తువుల వాడకాన్ని మన వేడుకలు, ఉత్సవాల్లో వాడితే మేలు కలుగుతుంది. వినాయక చవితి రాబోతుంది. ఈ వేడుకల్లో మట్టి గణపతి ప్రతిమలను పూజిస్తే పర్యావరణానికి ప్రయోజనం కలుగుతుంది. జల కాలుష్యాన్ని అరికట్టవచ్చు. మట్టి గణపతికి పూజలపై ప్రజలకు అవగాహన కల్పించాలి. ఇందులో భాగంగా పిఠాపురం నియోజకవర్గంలో మట్టితో చేసిన వినాయక విగ్రహాలు పూజించేందుకు తగిన ఏర్పాట్లు చేయాలని నిర్ణయించాం. అదే విధంగా దేవాలయాల్లో ప్రసాదాలను బటర్ పేపర్‌తో చేసిన కవర్లలో అందిస్తున్నారు. బటర్ పేపర్ వినియోగాన్ని తగ్గించాలని పలువురు నిపుణులు సూచించారు. అలాంటి కవర్ల స్థానంలో చిన్నపాటి తాటాకు బుట్టలు, ఆకులతో చేసిన దోనేలు వాడితే అవి వ్యర్థాల నిర్వహణ కూడా సులభం. వీటి వినియోగాన్ని పిఠాపురం నియోజకవర్గంలో ఉన్న ఆలయాల్లో ప్రయోగాత్మకంగా చేపట్టేందుకు కార్యాచరణ రూపొందించబోతున్నాం" అని తెలిపారు.



# ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయం

- మంత్రి డోలా స్పష్టీకరణ
- సచివాలయంలో ప్రజల నుంచి వినతుల స్వీకరణ




అమరావతి(చైతన్యరథం): ప్రజా సమస్యల పరిష్కారమే తమ ప్రభుత్వ ధ్యేయమని, తమ దృష్టికి వచ్చిన ప్రతి సమస్యకు సత్వరమే పరిష్కారం చూపుతామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా బాల వీరాంజనేయస్వామి అన్నారు. సోమవారం నాడు వెలగపూడిలోని సచివాలయంలో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి మంత్రి వినతులు స్వీకరించారు. వృద్ధులు, విభిన్న ప్రతిభావంతుల అసోసియేషన్ ప్రతినిధులు, రాష్ట్ర గ్రామ, వార్డు సచివాలయం అసోసియేషన్ ప్రతినిధులు మంత్రిని కలిసి తమ సమస్యలపై వినతి పత్రాలు అందించారు. సాధ్యమైనంత త్వరలో సమస్యలు పరిష్కరిస్తామని వారికి మంత్రి హామీనిచ్చారు. ఈ సందర్భంగా విభిన్న ప్రతిభావంతులకు వినికిడి యంత్రాలు, ప్లాస్టిక్ పరికరాలు అందించే కార్యక్రమాన్ని వైసీపీ ప్రభుత్వం నిలిపేసిందని గత 5 ఏళ్ల నుంచి ఏ ఒక్కరికి ఇవ్వలేదని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అర్హులైన వారందరికీ యంత్రాలు,ప్లాస్టిక్ పరికరాలు అందజేస్తామని హామీ ఇచ్చారు. విశాఖ జిల్లా గాజువాకకు చెందిన యువకుడు తాను క్యాన్సర్ తో బాధపడుతున్నానని పింఛన్ మంజూరు చేయాలని మంత్రిని కోరారు. త్వరలోనే పింఛన్ మంజూరు చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. గ్రామ సచివాలయ వార్డు సచివాలయ ఉద్యోగుల అసోసియేషన్ ప్రతినిధులు మంత్రిని కలిసి తమ సమస్యలు విన్నవించుకున్నారు రూరల్ ఏరియాలో గ్రామ సచివాలయంలో పనిచేస్తున్న డిజిటల్ అసిస్టెంట్‌లపై పని భారం పెరిగిపోతుందని, టెక్నికల్ స్కిల్స్ అధికంగా ఉన్న డిజిటల్ అసిస్టెంట్లను పాఠశాలలు, కాలేజీల్లో టెక్నికల్ విధులకు సంబంధించి తమ సేవలు వినియోగించుకోవాలని, గౌరవప్రదమైన వేతనం అందించాలని మంత్రిని కోరారు. గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థ పై పూర్తిస్థాయిలో అధ్యయనం చేసి నూతన విధివిధానాలు రూపొందిస్తామని మంత్రి తెలిపారు.

# సీఎంల సమావేశంపై అవాకులు, చెవాకులా?

## వైసీపీ నేత కాకాణిపై ధ్వజమెత్తిన సోమిరెడ్డి

నెల్లూరు: రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశాన్ని అభినందించాల్సింది పోయి అవాకులు, చెవాకులు పేలతారా అంటూ వైసీపీ నాయకుడు కాకాణి గోవర్ధన్‌రెడ్డిపై టీడీపీ ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి మండిపడ్డారు. నెల్లూరులో సోమవారం విలేకరులతో సోమిరెడ్డి మాట్లాడుతూ కాకాణి ఓ వైపు చేసిందంతా దోపిడీ..మరోవైపు నోరు తెరిస్తే బూతులు, అబద్ధాలేనని ధ్వజమెత్తారు. ముఖ్యమంత్రుల సమావేశంలో డ్రగ్స్ నియంత్రణకు కమిటీ వేయాలని నిర్ణయిస్తే కాకాణికి అంత ఉలుకెందుకని నిలదీశారు. చాలా కాలం తర్వాత ఇద్దరు తెలుగు రాష్ట్రాల సీఎంలు సమావేశమై రెండు రాష్ట్రాల ప్రయోజనాల గురించి చర్చిస్తే కాకాణి గోవర్ధన్ రెడ్డి పిచ్చిపిచ్చిగా మాట్లాడాడు. తెలంగాణ వాళ్లు.. తిరుమల దేవస్థానంలో వాటా కోరారు, ఓడరేవుల్లో భాగం అడిగారు, సముద్ర తీరంలో వాటా కావాలన్నారు.. అని నోటికొచ్చినట్టు మాట్లాడారు... ఆ సమావేశంలో కాకాణి పిల్లిలా టేబుల్ కింద కూర్చుని విన్నాడా. గత ఐదేళ్లలో ఏపీ, తెలంగాణ ముఖ్యమంత్రుల్లో ఒక సీఎం ప్యాలెస్ కు, మరో సీఎం ఫామ్ హౌస్ కి



పరిమితం అయ్యారు. ఆస్తులు దోచుకునే లోపాయకారీ ఒప్పందాలకు పరిమితమయ్యారు. సీనియర్ నాయకుడైన చంద్రబాబు నాయుడు సీఎంగా బాధ్యతలు చేపట్టి నెల గడవక ముందే రాష్ట్ర ప్రయోజనాల కోసం శ్రమిస్తున్నారు. ఒక అడుగు తగ్గి తెలంగాణ సీఎంతో సమావేశానికి వెళ్లారు. ఈ సమావేశాన్ని అభినందించాల్సింది పోయి అవాకులు..చెవాకులు పేలుతారా. కల్తీ మద్యం కేసుల్లో నుంచి బయటపడేయాలని చంద్రబాబు నాయుడు కాళ్లు పట్టుకుని ప్రాధేయపడిన కాకాణి కూడా ఈ రోజు ఆయన గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందని సోమిరెడ్డి ధ్వజమెత్తారు.

తిరుమలలో తెలంగాణ వాళ్లు వాటా అడిగారంట.. ఈ మాట అనడానికి సిగ్గుందా. వైసీపీ ఐదేళ్ల పాలనలో కోట్లకు కోట్లు దోచుకుని తిరుమల క్షేత్రంలో వ్యవస్థలను భ్రష్టుపట్టించారు. ప్రపంచలోనే ప్రముఖ పుణ్యక్షేత్రాన్ని అవినీతి కేంద్రంగా మార్చిన మీరు తిరుమల గురించి మాట్లాడటమా. రాష్ట్రంలో ఏడో తరగతి పిల్లల బ్యాగుల్లోనూ గంజాయి, డ్రగ్స్ దొరికే పరిస్థితికి రాష్ట్రాన్ని వైసీపీ తీసుకొచ్చింది. ఈ డ్రగ్స్ నియంత్రణకు ఇద్దరు డీజీలతో సమన్వయ కమిటీ ఏర్పాటుకు ముఖ్యమంత్రుల సమావేశంలో నిర్ణయం తీసుకుంటే తప్పుపడతారా. డ్రగ్స్ పై విచారణ జరిగితే బెంగళూరులో జరిగిన రేవ్ పార్టీ గుట్టు బయటపడిపోతోందని కాకాణి వణికిపోతున్నాడు. 2023లో ఆయనకు జారీ చేసిన ఎమ్మెల్యే స్టిక్కర్ రేవ్ పార్టీ వద్ద దొరకడంతో ఆయనలో భయం ఎక్కువైందని సోమిరెడ్డి ఎద్దేవా చేశారు.

చైతన్యరథం

పుణ్యభూమి నా దేశం నమో నమామి

సంపాదకీయం

# భూతం భరతం!!

అధికారంలోవున్న ఐదేళ్లూ అభివృద్ధి విధ్వంసానికి పాల్పడి.. ప్రగతి భవిష్యత్‌కు ప్రమాదకారిగా పరిణమించిన భూతాన్ని త్వరలోనే భూస్థాపితం చేస్తామన్న ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యలను లోతుగా చూస్తున్నారు రాజకీయ పరిశీలకులు. కొద్ది రోజుల క్రితమే ఏపీ మాజీ సీఎం జగన్ అక్రమాస్తుల కేసులో చోటుచేసుకున్న కీలక పరిణామంతో అన్వయిస్తున్నారు కూడా. సీబీఐ ప్రత్యేక కోర్టులో ఉన్న జగన్ అక్రమాస్తుల కేసులను రోజువారీ విచారణ చేపట్టాలని తెలంగాణ హైకోర్టు ఆదేశాలివ్వడమే ఆ కీలక పరిణామం. గత విచారణకు, ఇప్పటికీ ఎలాంటి పురోగతి కనిపించడం లేదంటూ న్యాయస్థానం అసంతృప్తి వ్యక్తం చేయడాన్ని -ప్రస్తుత పరిణామాల్లో చిన్న విషయంగా చూడలేం. నేరన్యాయ వ్యవస్థపై ప్రజావిశ్వాసం పూర్తిగా అడుగంటకముందే.. జగనుపై నమోదైన ఆర్థిక నేరాల కేసులను వేగంగా కొలిక్కి తెచ్చే ప్రయత్నానికి కోర్టు వ్యాఖ్యలు అద్దం పడుతున్నాయి. తండ్రి చేతుల్లోని ముఖ్యమంత్రి అధికారాన్ని అక్రమార్జనకు ఆయుధం చేసుకున్న జగన్ -క్విడ్ ప్రో కొ (నీకిది.. నాకది) వ్యూహంతో రూ.48వేల కోట్ల అవినీతికి పాల్పడ్డారన్నది దర్యాప్తు సంస్థల వాదన. సీబీఐ, ఈడీ దాఖలు చేసిన 20 అభియోగపత్రాల నేపథ్యంలో.. 2011లో తొలి కేసు నమోదైతే, 2012లో తొలి చార్జిషీటు దాఖలైంది. అదే ఏడాది మే 27న జగన్‌ను సీబీఐ అరెస్ట్ చేసింది. 16 నెలలు చంచల్‌గూడ జైలులో గడిపిన జగన్.. 2013 సెప్టెంబరు 24న బెయిలుపై బయటికొచ్చారు. అప్పటినుంచి న్యాయవ్యవస్థనే బురిడీ కొట్టిస్తూ.. జగన్నాటకానికి తెరలేపారు. కేసుల్లో విచారణ ఆలస్యమయ్యేలా ఏళ్లతరబడి ఎత్తులు వేస్తూనే ఉన్నారు. పాదయాత్ర, రాజకీయ కార్యకలాపాలు, ఇతరత్రా కారణాల సాకులు చూపిస్తూ వ్యక్తిగత హాజరు నుంచి మినహాయింపు పొందుతూనే ఉన్నారు. ఆ తరుణంలోనే 'ఒక్కఛాన్స్' ముఖ్యమంత్రిగా గద్దెనెక్కిన జగన్ -నిరంతరం ప్రజాసేవలో నిమగ్నమైనందువల్ల కేసుల విచారణకు హాజరు కాలేకపోతున్నానంటూ కొన్నాళ్లు గడిపారు. భారీ ఆర్థిక లోటుతో ప్రమాదకర స్థితిలోవున్న ఏపీని కాపాడాల్సిన బాధ్యత తన భుజస్కంధాలపై ఉందని... అందువల్ల విచారణకు రాలేకపోతున్నాననీ పిటిషన్లూ సమర్పించారు. పిటిషన్‌ను కింది కోర్టు తిరస్కరిస్తే.. హైకోర్టు నుంచి అనుమతి సాధించారు. అన్ని చార్జిషీట్లను కలిపి ఒకేసారి విచారించాలనీ జగన్ పిటిషన్లు దాఖలు చేశారు. తన తండ్రి రాజశేఖర్‌రెడ్డి హయాంలో తీసుకున్న నిర్ణయాలకూ తనకూ సంబంధం లేదంటూ డిశ్చార్జి పిటిషన్లూ దాఖలు చేశారు. విచారణ జాప్యానికి ఎత్తుల మీద ఎత్తులు వేస్తూ.. 39 క్వాష్, 95 డిశ్చార్జి పిటిషన్లు దాఖలు చేశారు. ఇప్పటికి ఆరుగురు జడ్జీలు బదిలీ అయినా.. జగన్ కేసుల విచారణ అడుగు కూడా ముందుకు పడలేదు. జగన్ సహా అక్రమాస్తుల కేసుల్లో ఇరుక్కున్న నిందితుల కాలహరణ వ్యూహాలతో ఆయా కేసుల్లో విచారణలు ఇప్పటికి మూడువేల సార్లకుపైగా వాయిదాలు పడటం అత్యంత శోచనీయం!

వేగంగా మారుతోన్న రాజకీయ పరిణామాల నేపథ్యంలో -సర్వోన్నత న్యాయస్థానం వద్ద జగన్‌కు పీటముడి బిగుస్తున్నట్టే కనిపిస్తోంది. జగన్ అక్రమాస్తుల కేసుల్లో విచారణ ఎందుకు ఆలస్యమవుతోందంటూ కొద్దిరోజుల క్రితం సీబీఐని సుప్రీంకోర్టు ప్రశ్నించడాన్ని ఈ కోణంలోనే చూడాలి. జాప్యానికి కారణాలు చూపిస్తూ అఫిడవిట్ దాఖలు చేయమన్న జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ దీపాంకర్ దత్తా ధర్మాసనం.. విచారణ వేగంగా పూర్తిచేయాలనీ ఆదేశించింది. జాప్యానికి డిశ్చార్జ్ పిటిషన్లే కారణమన్న సీబీఐ అదనపు సొలిసిటర్ జనరల్ సమాధానంపై కోర్టు సంతృప్తిపడలేదు. రాజకీయ కారణాలతో ట్రయల్ ఆలస్యం కాకూడదని వ్యాఖ్యానిస్తూ, జగన్ బెయిల్ రద్దు, తెలంగాణ నుంచి మరో రాష్ట్రానికి కేసు బదిలీ పిటిషన్లను కలిపే ఆగస్టు మొదటివారంలో ప్రారంభమయ్యే సెషన్స్‌లో విచారణ చేపడతామని స్పష్టం చేయడం.. జగన్‌కు జైలు రోజులు దగ్గర పడుతున్నట్టే అంటున్నారు కేసును దగ్గరగా చూస్తున్న నిపుణులు. ఈ తరుణంలో -త్వరలోనే భూతాన్ని భూస్థాపితం చేస్తామన్న ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యలకు ప్రాధాన్యత సంతరించుకుంది. తండ్రి అధికారాన్ని అడ్డుపెట్టుకుని దారుణ ఆర్థిక నేరాలకు పాల్పడిన జగన్.. ముఖ్యమంత్రిగా గద్దెనెక్కిన తరువాత రాష్ట్రాన్ని అంతకంటే ఎక్కువగా దోచుకున్నారన్న అభియోగాలూ తెలెత్తుతున్నాయి. జగన్ విధ్వంస పాలన కారణంగా రాష్ట్రానికి భారీ నష్టం వాటిల్లిందని పదేపదే చెబుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబు.. గత ప్రభుత్వంలో చోటుచేసుకున్న ఆర్థిక నేరాలూ, నష్టాలపైనా లోతైన అధ్యయనమే చేస్తున్నారు. చట్టాల్లో లొసుగులను వాడుకుని తనపై కేసులు విచారణకే రాకుండా ఇన్నేళ్లూ అడ్డుకున్న జగన్ -రాజకీయ అధికారాన్నీ కోల్పోయి నిరత్తరుడిగా మిగిలాడు. దాదాపు పన్నెండేళ్లు బెయిల్‌పై గడిపేసిన జగన్ -ఇక తప్పించుకునే అవకాశమే లేదంటున్నారు నిపుణులు. ఇప్పటిదాకా జరిగింది ఒక ఎత్తు. ఇకపై జరగబోయేది మరో ఎత్తు... అన్నది నిపుణుల నుంచి వినిపిస్తోన్న మాట. అంటే.. -భూతం భరతం ఖాయమన్నమాట!!

## లెన్స్‌లైన్





**అన్నను కలుద్దాం నాన్నా..**

ఏ చిన్న కష్టమొచ్చినా.. ఓదార్చడానికి ఓ నాయకుడొచ్చాడు. పరిష్కారం చూపించడమే కాదు, ధైర్యంగా ముందుకెళ్లమంటూ భరోసా నిస్తున్నాడు. యువనేత లోకేష్ నిర్వహిస్తున్న 'ప్రజాదర్బార్'కు ప్రజలు పోటెత్తుతున్నారు. తమ కష్టాన్ని యువనేతకు చెప్పుకోడానికి నాన్నను తీసుకుని వస్తున్న ఓ చిన్నారి. ఇలాంటి దృశ్యాలు ఉండవల్లిలో నిత్యం కోకొల్లలు.

### అభివృద్ధి వెలుగులు నింపగల

# వైకుంఠపురం బరాజ్

కృష్ణా నదికి వరద రోజులు అంతకంతకూ తగ్గిపోతున్నాయి. తక్కువ రోజుల్లో ఎక్కువ వరద నీటిని ఒడిసిపట్టే మార్గాలు వెతుక్కోకపోతే.. ఆంధ్ర రాష్ట్రం అన్యాయమైపోతుంది. -గత ప్రభుత్వ పాలకుడు కోటలు దాటించిన మాటలివి. అనేక సమావేశాల్లో, తగిన సందర్భాల్లో గత ప్రభుత్వ పాలకుడు పలికిన దాంభికాలు మిగిలాయి తప్ప ప్రాజెక్టు పనులు అడుగు ముందుకు పడలేదు. మాజీ ముఖ్యమంత్రి జగన్ దగాకు గురైన అనేకానేక నీటి ప్రాజెక్టుల్లో -వైకుంఠపురం బరాజ్ ఒకటి. చంద్రబాబు 3.0 సర్కారుపై అక్కసు, రాజధాని అమరావతి ప్రజలపై పెంచుకున్న పగతోనే.. జలసిరిని అందించే ప్రాజెక్టుకు జగన్ ఉరి వేశాడన్నది ఎవ్వరూ కాదనలేని సత్యం. ప్రాజెక్టు పనులపై ఐదేళ్లపాటు తియ్యటి మాటలు చెప్పిన జగన్.. సంపద సృష్టికి ఇరుసులాంటి ప్రాజెక్టును మాత్రం అటకెక్కించారు.

నిజానికి -వరద సమయంలో వృధాపోతున్న కృష్ణా జలాలను ఒడిసిపట్టడానికి మునుపటి చంద్రబాబు ప్రభుత్వం ఆలోచనల నుంచి పుట్టిందే వైకుంఠపురం బరాజ్ ప్రాజెక్టు. ప్రజా రాజధాని అమరావతి భవిష్యత్ తాగునీటి అవసరాలు తీర్చే సదుద్దేశంతో -గుంటూరు జిల్లా అమరావతి మండలం వైకుంఠపురం కలియుగదైవం వేంకటేశ్వరుని పాదాలచెంత బరాజ్ నిర్మించాలని నిర్ణయించారు. ఫిబ్రవరి 13, 2019న అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు రూ.2,169 కోట్లతో 3.068 కిలోమీటర్లు పొడవున కృష్ణానదిపై వైకుంఠపురం బరాజ్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.

-నీరుకొండ ప్రసాద్

యాదృచ్ఛికమే అనుకున్నా -మద్రాసు నుంచి విడిపోయిన తర్వాత ఆంధ్ర రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం పంతులు తొలి ప్రాజెక్టుగా ప్రకాశం బ్యారేజ్ నిర్మాణానికి ఫిబ్రవరి 13, 1954న శంకుస్థాపన చెయ్యడం. సరిగ్గా 65 ఏళ్ల తరువాత అదే కృష్ణా నదిపై అదే రోజు వైకుంఠపురం బరాజ్‌కి చంద్రబాబు శంకుస్థాపన చేశారు. రెండు తేదీలు ఒకటే కావడం ఒకటైతే, ఆంధ్ర రాష్ట్రానికి తొలి ముఖ్యమంత్రి ప్రకాశం పంతులు, నవ్యాంధ్రకు తొలి ముఖ్యమంత్రిగా చంద్రబాబు ఉండటం మరో విశేషం. అప్పట్లో ప్రకాశం బరాజ్ నిర్మాణానికి రూ2.77 కోట్లు ఖర్చు కాగా, వైకుంఠపురం బరాజ్‌కి రూ.2,169 కోట్లు ఖర్చవుతుంధని అంచనా వేశారు. కృష్ణా జలాలను ఒడిసి పట్టేందుకు 10 టిఎంసి సామర్థ్యంతో చంద్రబాబు ప్రభుత్వం రూపొందించిన వైకుంఠపురం బరాజ్ ప్రాజెక్టును -వైకాపా అధికారంలోకి వచ్చిన మరుక్షణమే నిర్దాక్షిణ్యంగా నిలిపేసింది. ప్రాజెక్టు సాకారమైతే భూగర్భ జలాల వృద్ధితోపాటు కరవు ప్రాంతాలకు ఎత్తిపోతలతో నీటిని తరలించే మేలు జరిగేది. కాని జగన్ సర్కారు మొగ్గదశలోనే ప్రాజెక్టును తుంచేసింది. నవ్యాంధ్ర రాజధాని అమరావతి తాగునీటి అవసరాలతోపాటు అత్యవసర సమయంలో ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల్లో సాగునీటి కొరతనూ అధిగమించడానికి వీలుగా వైకుంఠపురం ప్రాజెక్టుకు రూపకల్పన చేసింది చంద్రబాబు సర్కారు. ప్రకాశం బ్యారేజీకి 23 కిలోమీటర్ల ఎగువన, పులిచింతల ప్రాజెక్టుకు 60 కిలోమీటర్ల దిగువన దీని నిర్మాణానికి ప్రతిపాదనలు రూపొందించారు. ఇందులో భూసేకరణకు రూ.771 కోట్లు, బరాజ్ నిర్మాణానికి రూ.1088 కోట్లు, నావిగేషన్ పనులకు రూ.88 కోట్లు, రహదారులు, భవనాల నిర్మాణం, ఇతర మౌలిక వసతుల ఏర్పాటుకు రూ.222 కోట్ల రూపాయలు కేటాయించారు. 2019 ఫిబ్రవరిలోనే నిర్మాణం ప్రారంభించి 24 నెలల్లో పూర్తి చేయాలని లక్ష్యం పెట్టుకున్నారు. ప్రతిపాదిత 23.22 కిలోమీటర్ల బరాజ్‌లో 67 పియర్లు, 168 వెంట్లు ఉండేలా డిజైన్ చేశారు. కానీ, అబద్ధాల పాలకుడు జగన్ గద్దెనెక్కగానే పనులు పూర్తిగా నిలిపేశారు. వైకుంఠపురం ప్రాజెక్టు పూర్తైవుంటే.. సమీప ప్రాంతాలన్నీ బహుముఖాలుగా అభివృద్ధి చెంది ఉండేవి. ఇప్పుడు మళ్లీ కూటమి ప్రభుత్వం రావడం, చంద్రబాబు ముఖ్యమంత్రి కావడంతో తమ ఆకాంక్షలు నెరవేరే రోజొస్తుందని ఈ ప్రాంత రైతులు, ప్రజలు గంపెడాశతో ఎదురు చూస్తున్నారు.

బరాజ్ నిర్మాణం పూర్తైతే, స్థానిక ఉపనదులు మున్నేరు, పాలేరు మరియు కట్టలేరు నుంచి అందుతున్న వరద నీటిని డిమాండ్ ఆధారంగా నిల్వ చేసి వినియోగించొచ్చు. విజయవాడ, గుంటూరు, అమరావతి మరియు చుట్టుపక్కల ఎగువ ప్రాంతాల మండలాలకు స్థిరమైన తాగునీటి సౌకర్యం కలుగుతుంది. పరీవాహక ప్రాంతాల నుంచి ఉపయోగించబడని నీటిని నిల్వ చేయడం వలన కృష్ణా ఎగువ ప్రాంతంలో స్థిరమైన నీటి వనరు ఏర్పడుతుంది. దీనివల్ల భూగర్భ జలాల మట్టం పెరుగుతుంది. పర్యాటకం మరియు నావిగేషన్ మెరుగుపరచవచ్చు. ఆక్వా కల్చర్ అభివృద్ధి, రివర్ ఫ్రంట్ అభివృద్ధి కార్యకలాపాలు సాధ్యమవుతాయి. గుంటూరు, కృష్ణా జిల్లాలు మరియు చుట్టుపక్కల మండలాలకు తాగునీటి సౌకర్యం కల్పించడమే కాదు, కృష్ణా డెల్టా వ్యవస్థ కింద 13.08 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరించొచ్చు.

ముఖ్యంగా నదిలో నీటిమట్టం పెరగడం వలన అమరావతి ఎగువప్రాంతం నిండుకుండలా ఉంటుంది. దీంతో పర్యాటక, ఆధ్యాత్మిక కేంద్రంగా అమరావతి పరిఢవిల్లుతుందన్నది ఆలోచన. కృష్ణానదిపై శ్రీశైలం, ప్రకాశం బ్యారేజ్‌లతోపాటు పులిచింతల ప్రాజెక్టులు ఉన్నాయి. గోదావరిపై ధవళేశ్వరం బ్యారేజ్ వుంది. వైకుంఠపురం బ్యారేజ్ నిర్మిస్తే రాష్ట్రంలో ఇది అయిదవది అవుతుంది. ఈ బరాజ్ రాజధానికే తలమానికం అవుతుందన్న ఆశలు మళ్లీ చిగురిస్తున్నాయి. పులిచింతల నుంచి 62 కి.మీ దూరంలో వైకుంఠపురం బరాజ్, అక్కడనుంచి 23 కిమీ దూరంలో ప్రకాశం బరాజ్, అక్కడినుంచి 12 కి.మీ దిగువకు చోడవరం బరాజ్ ఉంటాయి. మొత్తం 97 కిలోమీటర్ల మేర నదిలో పుష్కలంగా నీరుండేలా ప్రణాళిక సిద్ధం చేశారు అప్పుడు. ఈ బరాజ్ పూర్తి చేసి నిరంతరం నదిలో నీరుండేలా చేసి అందమైన నగరంగా అమరావతిని నిర్మించాలన్నది అసలు ప్రణాళిక. వైకుంఠపురం బరాజ్ నుంచి అమరావతి, వెంకటేశ్వరస్వామి ఆలయాలు, బాహ్య, అంతర వలయ రహదారులు, నదికి అటువైపు దుర్గమ్మ ఆలయం... ఇలా ఏ నగరానికీ లేనటువంటి శోభను అమరావతికి కల్పించి ప్రపంచంలో ఐదు అగ్రశ్రేణి నగరాల్లో ఒకటిగా తీర్చిదిద్దాలని అప్పట్లో నిర్ణయించారు.

అమరావతి సాకారానికి మోకాలడ్డిన వైకాపా.. రాజధాని భవిష్యత్ అవసరాలు తీర్చేలా మునుపటి ప్రభుత్వం రూపొందించిన ప్రాజెక్టులన్నింటినీ నామరూపాలు లేకుండా చేసింది. ఎంతో ప్రయోజనకరమైన వైకుంఠపురం ప్రాజెక్టునూ అడ్డుకుంది. కృష్ణాలో ఎప్పుడు దండిగా నీళ్లొస్తాయో, ఎప్పుడు కరవు వస్తుందో ఊహించలేం. అయినా కొన్ని సీజన్లలో కురిసే వర్షాలతో టీఎంసీల కొద్దీ జలాలు సముద్రంలో కలిసిపోతున్నాయి. కిందటేడాది మొత్తంమీద 1131 టిఎంసి జలాలు వృధాపోయాయని అంచనా.

ప్రస్తుతం పులిచింతల, ప్రకాశం బరాజ్‌ల మధ్య 2.61 టిఎంసికి మించి వరద నీరు నిల్వచేసే అవకాశం లేదు. దీంతో అదనంగా వచ్చే వరదను ప్రకాశం బరాజ్ నుంచి దిగువకు వదిలేస్తున్నారు. ఈ పరిస్థితుల్లో వైకుంఠపురం బరాజ్ నిర్మాణం పూర్తైతే, కనీసం పది టిఎంసి జలాలు నిల్వచేసుకునే వీలుండేది. కరవు పరిస్థితుల్లో సాగునీటి అవసరాలకు ఉపయుక్తమయ్యేది. ఇంతటి ఉపయుక్తమైన ప్రాజెక్టును వైకాపా సర్కారు కక్షకొద్దీ నిలిపేయడం దారుణం.

వైకుంఠపురం ప్రాజెక్టు నిలిపివేతతో అమరావతి, పరసర ప్రాంతాల అభివృద్ధి అవకాశం చేజారింది. పులిచింతలలో 48 టిఎంసిలు, వైకుంఠపురంలో 10 టిఎంసి అందుబాటులోవుంటే డెల్టా రైతులకు సాగునీరు భరోసా లభించేది. ■



బరాజ్ నిర్మించాలనుకున్న ప్రాంతంలో ఒంపు తిరిగిన కృష్ణమ్మ

వైకుంఠపురం బరాజ్ ప్రాజెక్టు పూర్తైతే.. భూగర్భ జలాల వృద్ధి సాధ్యమయ్యేది. అచ్చంపేట, క్రోసూరు, అమరావతి మండలాల్లో సాగర్ కాల్వల చివరి ఆయకట్టుకు సక్రమంగా నీరందేది. కొన్ని ఎత్తిపోతల పథకాల ఏర్పాటుతో పెదకూరపాడు నియోజకవర్గానికి బరాజ్ వరప్రదాయినిగా మారేదనడంలో సందేహాలు అక్కర్లేదు. కృష్ణా జిల్లానుంచి నేరుగా వైకుంఠపురం చేరుకోవడానికి రవాణా సౌకర్యాలు మెరుగుపడేవి. హైదరాబాద్‌నుంచి వచ్చేవారు విజయవాడ వెళ్లాల్సిన పనిలేకుండానే బరాజ్ మీదుగా అమరావతి చేరుకునే అవకావం ఉంటుంది. మరోవైపు చేపల పెంపకం, బోటింగ్, నదిఒడ్డున పర్యాటక రిసార్టులు, అతిథిగృహాలవంటి ఆకర్షణలు సమకూరి స్థానికంగా ఉపాధి అవకాశాలు మెరుగయ్యేవి. ఇన్ని లాభాలున్న ప్రాజెక్టును కొత్త ప్రభుత్వం ముందుకు తీసుకెళ్తుందన్న ఆశతో పరిసరాల ప్రజల ఎదురు చూస్తున్నారు.

చైతన్యరథం

# సామాన్యులకు అండగా లోకేష్ 'ప్రజాదర్బార్'





- నూతన ప్రభుత్వంలో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి
- 13వ రోజు విన్నపాల వెల్లువ

అమరావతి(చైతన్యరథం): ప్రజా సమస్యల పరిష్కారానికి నూతన ప్రభుత్వం కృషిచేస్తోంది. గత ఐదేళ్లు ఎలాంటి భరోసా లభించక సామాన్యులు అనేక కష్టాలు ఎదుర్కొన్నారు. తమ సమస్యలు ఎవరికి చెప్పుకోవాలో అర్థంకాక సతమతమయ్యారు. అలాంటి వారికి విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ నిర్వహిస్తున్న "ప్రజాదర్బార్" భరోసా ఇస్తోంది. మంగళగిరితో పాటు రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు ఉండవల్లి నివాసంలో యువనేతను నేరుగా కలిసి తమ సమస్యలను విన్నవిస్తున్నారు. సోమవారం కూడా ప్రజాదర్బార్‌కు పెద్దఎత్తున ప్రజలు తరలివచ్చారు. ప్రతి ఒక్కరి విజ్ఞప్తి స్వీకరించిన యువనేత.. పరిష్కారానికి కృషిచేస్తానని హామీ ఇచ్చారు.



## న్యాయం కోసం రిటైర్డ్ హెడ్ కానిస్టేబుల్ కుటుంబం

రిటైర్డ్ హెడ్ కానిస్టేబుల్ అయిన తన భర్తను ఆస్తి కోసం వారి అన్నదమ్ములు క్రూరంగా హత్య చేశారని, తగిన న్యాయం చేయాలని పశ్చిమగోదావరి జిల్లాకు చెందిన ఇంటి పుష్పావతి, అమె కుమారుడు సురేష్ మంత్రి.. లోకేష్‌ను కలిసి కన్నీటిపర్యంతమయ్యారు. 2013లో ఇంటి రామలింగం హెడ్ కానిస్టేబుల్‌గా ఉద్యోగ విరమణ పొందారు. అప్పటి నుంచి స్వగ్రామంలోనే నివసిస్తున్నారు. రామలింగానికి చెందిన రెండెకరాల పొలాన్ని గతప్రభుత్వ అండతో అయన సోదరులు కబ్జా చేశారు. దీనిపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడంతో పథకం ప్రకారం ఆయన్ను హత్య చేశారు. వారి 11 ఆవులను చంపడంతో పాటు కొబ్బరిచెట్లు నరికివేసి భయభ్రాంతులకు గురిచేశారు. పోలీసులకు ఫిర్యాదు చేయగా.. పాలకొల్లు గ్రామీణ సీఐ, ఎస్సై నిందితులతో కుమ్మక్కై కేసును నీరుగార్చారని బాధితులు అవేదన వ్యక్తం చేశారు. కేసును రీ ఓపెన్ చేసి తమకు న్యాయం చేయాలని కోరారు. సదరు విజ్ఞప్తిపై స్పందించిన మంత్రి లోకేష్.. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు.

## సొంతింటి కల నెరవేర్చాలి

గత ప్రభుత్వం తొలగించిన రేషన్ కార్డు, దివ్యాంగ పెన్షన్ పునరుద్ధరించాలని మంగళగిరి నియోజకవర్గం సీతానగరానికి చెందిన ధనుకొండ గిరిధర్ సాగర్ లోకేష్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు. కార్పెంటర్‌గా పని చేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్న తనకు సొంత ఇల్లు లేదని, ఇల్లు మంజూరు చేసి ఆదుకోవాలని మంగళగిరికి చెందిన ఉద్దంటి వీరాంజనేయులు కోరారు. అనారోగ్యంతో బాధపడుతున్న తన కుమార్తెకు దివ్యాంగ పెన్షన్ మంజూరు చేయాలని చింతలపూడికి చెందిన తిరుమలశెట్టి శివనాగేశ్వరమ్మ విజ్ఞప్తి చేశారు. ఇంజనీరింగ్ చదివిన తనకు ఉద్యోగం కల్పించాలని తాడేపల్లికి చెందిన చైతన్య సాయి కోరారు. గత ప్రభుత్వంలో ఎన్నిసార్లు విన్నవించినా ఫలితం లేదని, ప్రజా ప్రభుత్వంలో వృద్ధాప్య పెన్షన్ మంజూరు చేసి ఆదుకోవాలని మంగళగిరికి చెందిన వెనిగళ్ల కృష్ణప్రసాద్ విజ్ఞప్తి చేశారు. రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి, వైద్య ఖర్చుల కోసం కోసం అప్పులపాలమయ్యామని, ఆర్థికసాయం చేసి ఆదుకోవాలని మంగళగిరి ఆంజనేయకాలనీకి చెందిన వి.రామలింగ సాయి కోరారు. మంగళగిరి 27వ వార్డులోని చర్చి, ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా కాపాడాలని బందారు క్రిష్టాఫర్ కోరారు. శృంగారపురం మీదుగా రేవేంద్రపాడు నుంచి పెదపాలెం వరకు ఉన్న ఆర్ అండ్ బీ సీసీ రోడ్డుకు మరమ్మతులు చేయాలని గ్రామస్థులు కోరారు. గత ప్రభుత్వం డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ పోస్టుల కోసం నిర్వహించిన ప్రిలిమినరీ పరీక్ష తప్పుల తడకగా ఉండటంతో తీవ్రంగా నష్టపోయామని, తగిన న్యాయం చేయాలని ప్రభుత్వ ఉపాధ్యాయులు యువనేతను కలిసి విజ్ఞప్తి చేశారు. విజయవాడలోని అంబేద్కర్ స్టడీ సర్కిల్ లో నిర్వహిస్తున్న గ్రూప్-2 మెయిన్స్ శిక్షణా తరగతులను మరో మూడు నెలలు పొడిగించాలని విద్యార్థులు కోరారు. ఆయా సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని లోకేష్ భరోసా ఇచ్చారు.

















## ఇసుక అక్రమ నిల్వలపై విచారణకు స్పీకర్ అయ్యన్న ఆదేశం



నర్సీపట్నం: అనకాపల్లి జిల్లా నర్సీపట్నం నియోజకవర్గంలోని గబ్బాడ డిపోలో ఇసుక అక్రమ నిల్వలపై విచారణకు శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఆదేశించారు. డిపోలో అక్రమంగా నిల్వ ఉంచిన 65 వేల టన్నుల ఇసుకపై విచారణ జరపాలన్నారు. వందల కోట్ల రూపాయల విలువైన ఇసుకను అక్రమంగా దోచుకున్న మాఫియాను బయట పెట్టాలన్నారు. అక్రమాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దొంగలను పట్టుకోకుండా ఇసుక పంచితే సాక్ష్యాలను తొలగించినట్టు అవుతుందని అన్నారు. విచారణ జరిపి కేసు నమోదు చేసిన తర్వాతే ఇసుక బయటకు తీయాలని సూచన చేశారు.

## అగ్నిప్రమాదాలు, విపత్తుల నియంత్రణకు దీర్ఘకాల ప్రణాళిక

- అత్యవసర పనులకు ప్రాధాన్యం ఇచ్చే విధంగా చర్యలు
- 15వ ఆర్థిక సంఘం నిధులు వినియోగించుకోవాలి
- ఆ శాఖల అధికారులకు హోంమంత్రి అనిత ఆదేశం



విజయవాడ: రాష్ట్ర విపత్తులు నిర్వహణ, అగ్నిమాపక శాఖలో సమస్యలపై హోం మంత్రి వంగలపూడి అనిత అధ్యక్షతన సోమవారం పూర్తిస్థాయి సమీక్ష సమావేశం జరిగింది. ముఖ్యంగా అగ్నిమాపక శాఖ ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు, అగ్నిమాపక వాహనాలు, భవనాల నిర్మాణానికి అవసరమైన వనరులపై చర్చించారు. ఇందులో భాగంగా 15వ ఆర్థిక సంఘం అగ్నిమాపక సేవల ఆధునికీకరణ కింద వచ్చే నిధులను పూర్తిగా ఖర్చు పెట్టి సక్రమంగా వినియోగించుకునేలా తగిన ప్రణాళిక రూపొందించుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వం అత్యవసర పనులకు అవసరమైన నిధులు సమకూర్చి అగ్నిమాపకశాఖ తక్షణ అవసరాలకు ప్రాధాన్యం ఇచ్చే విధంగా చర్యలు తీసుకుంటుందన్నారు. రానున్న ఐదేళ్లలో అగ్నిమాపక శాఖ ఆధునికీ కరణ పరికరాలు, వసతులతో ఒక దీర్ఘకాలిక ప్రణాళిక రూపొందించుకుని ఎటువంటి విపత్తులు, అగ్ని ప్రమాదాలు, తుఫాన్లు, వరదలు, రోడ్డు, రైలు ప్రమాదాలను పూర్తిస్థాయిలో ఎదుర్కొనేందుకు సమాయత్తం అయ్యేలా ప్రభుత్వం పూర్తిగా సహకరిస్తుందని వివరించారు. ఈ సమావేశంలో ప్రిన్సిపల్ సెక్రటరీ హరీష్‌కుమార్ గుప్తా, అగ్నిమాపక శాఖ డీజీ శంకబత్ర బాక్షి, అదనపు సంచాలకులు, అగ్నిమాపక అధికారులు పాల్గొన్నారు.

## టెట్ షెడ్యూల్లో మార్పులు

### అక్టోబర్ 3 నుంచి పరీక్షలు

అమరావతి: రాష్ట్రంలో 16,347 టీచర్ పోస్టుల భర్తీ కోసం మెగా డీఎస్సీ నిర్వహణకు సిద్ధమైన చంద్రబాబు ప్రభుత్వం మరోసారి టెట్ నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఈ నెల 2న టెట్ నోటిఫికేషన్ విడుదల చేసినప్పటికీ... అభ్యర్థుల విజ్ఞప్తి మేరకు టెట్, డీఎస్సీలకు సన్నద్ధమయ్యేందుకు మరింత గడువు ఇస్తూ ఇటీవల నిర్ణయం తీసుకుంది. ఈ నేపథ్యంలో టెట్ షెడ్యూల్‌లో పలు మార్పులతో సోమవారం సవరించిన నోటిఫికేషన్ విడుదల చేసింది. పాత నోటిఫికేషన్ ప్రకారం ఆగస్టు 5 నుంచి 20వరకు టెట్ పరీక్షలు జరగాల్సి ఉండగా... వాటిని అక్టోబర్ 3 నుంచి 20వరకు నిర్వహించాలని నిర్ణయించింది. డీఎస్సీలో టెట్‌కు 20శాతం వెయిటేజీ ఉన్న విషయం తెలిసిందే.

*టెట్ సవరించిన షెడ్యూల్ ఇదే...*

| | |
|---|---|
| టెట్ నోటిఫికేషన్ విడుదల | : జులై 2 |
| పరీక్ష ఫీజు చెల్లింపు | : ఇప్పటికే ప్రారంభం కాగా... ఆగస్టు 3 వరకు. |
| ఆన్‌లైన్ దరఖాస్తులు | : ఆగస్టు 3 వరకు |
| ఆన్‌లైన్ మాక్‌టెస్ట్ | : సెప్టెంబర్ 19 నుంచి అందుబాటులోకి |
| హాల్‌టికెట్ల డౌన్‌లోడ్ | : జులై 22 నుంచి |
| పరీక్షలు | : అక్టోబర్ 3 నుంచి 20వరకు (రెండు సెషన్లలో) |
| ప్రొవిజనల్ కీ | : అక్టోబర్ 4న |
| ప్రాథమిక కీపై | |
| అభ్యంతరాల స్వీకరణ | : అక్టోబర్ 5 నుంచి |
| తుది కీ విడుదల | : అక్టోబర్ 27 |
| ఫలితాలు విడుదల | : నవంబర్ 2న |

# టీటీడీలో గత ప్రభుత్వ దోపిడీపై విచారణ జరిపించాలి

- మాజీ ఈవో ధర్మారెడ్డి, భూమన అక్రమాలు వెలికితీయాలి
- ఇష్టానుసారంగా నిధులను పక్కదారి పట్టించారు
- జగన్‌ను కాపాడేందుకు ధర్మారెడ్డి ఢిల్లీ చుట్టూ తిరిగారు
- శ్రీవారి టిక్కెట్ల పేరుతో దోచుకుని లెక్కలు చూపించలేదు
- నిర్మాణాల పేరుతో భారీగా లూటీ చేశారు
- ఉదయాస్తమాన సేవా టిక్కెట్లలోనూ కుంభకోణం
- దాతల విరాళాల్లో భిన్నమైన పద్ధతిని అవలంబించారు
- తిరుమల కాంప్లెక్స్ 5 నిర్మాణంలో కమీషన్లు నొక్కారు
- నేతల సిఫార్సులతో సలహాదారులు, ఉద్యోగుల నియామకం
- ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి టీడీపీ నేతల ఫిర్యాదు

అమరావతి: టీటీడీ మాజీ ఈవో ధర్మారెడ్డి, మాజీ చైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డిలపై సోమవారం సీఎస్ నీరబ్‌కుమార్‌కు టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి గురజాల మాల్యాద్రి, రాష్ట్ర అధికార ప్రతినిధి నీలాయపాలెం విజయ్ కుమార్ ఫిర్యాదు చేశారు. వైసీపీకి లబ్ధిచేకూర్చేందుకు ధర్మారెడ్డి, భూమన కరుణాకర్‌రెడ్డి అక్రమాలకు తెగబడ్డారని, సాంప్రదాయాలకు విరుద్ధంగా నడుచుకున్నారని, వారిపై సీబీ సీఐడీ లేదా విజిలెన్స్ శాఖతో విచారణ జరిపి అక్రమాలను వెలికితీయాలని కోరారు. ఫిర్యాదులో గత ప్రభుత్వంలో జరిగిన అవినీతి, ఈవో, చైర్మన్ల అక్రమాలను వివరించారు. రాజశేఖర్‌రెడ్డి మాదిరిగానే సాంప్రదాయానికి విరుద్ధంగా ఐఏఎస్ అధికారికి కాకుండా ధర్మారెడ్డిని జేఈవోగా తరువాత ఈవోగా జగన్ రెడ్డి ప్రభుత్వం నియమించింది. తిరుమల శ్రీవారిని దర్శించుకునే బడా పారిశ్రామికవేత్తలు, వ్యాపారవేత్తలతో తనకున్న పరిచయాలను దుర్వినియోగం చేస్తూ ఎన్నికల సమయంలో వైసీపీకి విరాళాల సేకరణకు మార్గంగా ధర్మారెడ్డి వ్యవహరించారు. తిరుమలలో గెస్ట్ హౌస్‌లకు కేటాయించే భూముల్లో కూడా ధర్మారెడ్డి సుప్రీంకోర్టు గైడ్ లైన్స్‌ను పాటించలేదు. ఫర్నిచర్ల మార్పు పేరుతో కోట్ల రూపాయలు పక్కదారి పట్టించారు. భక్తులు అనేక రకాలుగా ఇబ్బందులు పడుతున్నా జగన్ రెడ్డిపై పెండింగ్‌లో ఉన్న క్రిమినల్ కేసులు, వైసీపీ రాజకీయ వ్యవహారాలు చక్కబెట్టేందుకు ధర్మారెడ్డి ఢిల్లీకి తరచూ వెళుతుండేవారు. ధర్మారెడ్డి మొబైల్ ఫోన్ కాల్ డేటాను పరిశీలిస్తే క్రిమినల్ కేసుల్లో జగన్‌ను కాపాడేందుకు ఢిల్లీలో ఆయన రాజకీయ ప్రమేయం, కుతంత్రాలు స్పష్టంగా తేటతెల్లమవుతాయి. రూ.2 కోట్ల విలువైన డైమెండ్ వాచ్‌ను హైకోర్టు జడ్జికి ఆఫర్ చేశారనే వదంతులు కూడా ఆయనపై ఉన్నాయి. మాజీ చైర్మన్ కరుణాకర్‌రెడ్డి, ధర్మారెడ్డిలిద్దరూ బడ్జెట్‌తో సంబంధం లేకుండా ఇష్టానుసారంగా సివిల్ కాంట్రాక్టులకు టీటీడీ నిధులను పక్కదారి పట్టించారు. బడ్జెట్ పరిమితిని అధిగమించి మాజీ చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి రూ.475 కోట్లకు పెంచగా అనంతర చైర్మన్ కరుణాకర్ రెడ్డి భారీగా రూ.1,772కోట్లకు పెంచి తీవ్ర అక్రమాలకు పాల్పడ్డారు. ఎన్నికల్లో భూమన అభినయ్ రెడ్డికి లబ్ధి చేకూర్చేందుకు టీటీడీలో ధర్మారెడ్డి,కరుణాకర్‌రెడ్డి అక్రమాలకు తెగబడ్డారు.



శ్రీవాణి టిక్కెట్ల పేరుతో రూ.10,500 వసూలు చేసి ఆదబ్బులు ఏరకంగా ఖర్చు చేశారో చూపించలేదు. ఎవరు టీటీడీకి విరాళాలు ఇచ్చినా అవి శ్రీవాణి ట్రస్ట్ అకౌంట్‌లోకి జమ అవడంతో టీటీడీ బోర్డు అనుమతి లేకుండానే ఏ పని అయినా చేసుకునేలా అవకాశం కల్పించారు. పద్మావతి ఆసుపత్రి(రూ.550 కోట్లు), బాలాజీ ఇనిస్టిట్యూట్ (రూ.324 కోట్లు), స్విమ్స్ కార్డియో న్యూరో బ్లాక్ నిర్మాణాల్లో కూడా భారీ అక్రమాలకు పాల్పడ్డారు. ఆసుపత్రుల నిర్మాణానికి రూ.కోటి నుంచి రూ.1.5 కోట్లు విరాళం ఇచ్చే భక్తులకు 531 ఉదయాస్తమాన సేవా టిక్కెట్లు ఇచ్చి భారీ కుంభకోణానికి తెర లేపారు. రూ.200 కోట్లతో తిరుమలలో కర్ణాటక ప్రభుత్వ యాత్రా సముదాయం నిర్మాణం విషయంలో టీటీడీ కర్ణాటక ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి నిర్మాణ పనులు చేపట్టడానికి అనుమతించాలని ఒత్తిడి తెచ్చింది. తిరుమలలో గెస్ట్ హౌస్‌ల నిర్మాణం, విరాళాల విషయంలో వ్యక్తిగత దాతల విషయంలో టీటీడీ పూర్తిగా భిన్నమైన పద్ధతిని అవలంబించింది. తిరుమల కాంప్లెక్స్ 5 నిర్మాణంలో రూ.98 కోట్లు కమీషన్ల రూపంలో పక్కదారి పట్టాయి. వైసీపీ బడా నాయకులు సిఫార్సు చేసిన వారినే టీటీడీలో సలహాదారులు, ఉద్యోగులుగా ధర్మారెడ్డి నియమించారని ఫిర్యాదులో వివరించారు. వీటిపై విచారణ జరిపించాలని కోరారు.

# క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలి

- చికిత్స కోసం ఎంత ఖర్చయినా వెనుకాడొద్దు
- వైద్యాధికారులకు ఎంపీ కేశినేని శివనాథ్ ఆదేశం
- సిమెంట్ ఫ్యాక్టరీ ప్రమాద బాధితులకు పరామర్శ
- సీఎం దృష్టికి తీసుకెళ్లి ప్రభుత్వపరంగా ఆదుకుంటాం
- పరిశ్రమ యాజమాన్యంతో పరిహారం ఇప్పిస్తామని వెల్లడి



గొల్లపూడి/తాడేపల్లి : జగ్గయ్యపేట మండలం బోదవాడ గ్రామంలో అల్ట్రాటెక్ సిమెంట్ ఫ్యాక్టరీలో బాయిలర్ పేలుడు సంఘటన దురదృష్టకరమని, గాయపడిన బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యాధికారులను విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) ఆదేశించారు. అల్ట్రాటెక్ సిమెంట్ ఫ్యాక్టరీ ప్రమాదంలో గాయపడి గొల్లపూడి ఆంధ్రా ఆసుపత్రి, తాడేపల్లి మణిపాల్ ఆసుపత్రులలో చికిత్స పొందుతున్న 15 మందిని సోమవారం ఆయన స్థానిక టీడీపీ నాయకులతో కలిసి పరామర్శించారు. ఈ ఘటనలో మొత్తం 16 మంది గాయపడగా అవాల వెంకటేష్ మృతిచెందిన విషయం తెలిసిందే. ముందుగా ఆంధ్రా ఆసుపత్రి ఐసీయూలో చికిత్స పొందుతున్న జి.గోపీనాయక్ (34), బి.శివనారాయణ (45), సైదా (33), రవికుమార్ (20), బాలాజీ (28), అరవింద యాదవ్ (27), గుడ్డు కుమార్ (20), శుభం సోమి (25)లను పరామర్శించారు. బాధితుల ఆరోగ్య పరిస్థితి, అందుతున్న వైద్యసేవలను వైద్యులను అడిగి తెలుసుకున్నారు. బాధిత కుటుంబసభ్యులకు ధైర్యం చెప్పారు. క్షతగాత్రులలో జి.గోపీనాయక్, బి.శివనారాయణకు తీవ్రగాయాలు కావడంతో 48 గంటలు అబ్జర్వేషన్‌లో పెట్టారు. బాధితుల ఆరోగ్య పరిస్థితి ఎలా ఉందనే విషయం చెప్పటం లేదని బాధిత కుటుంబాలు ఆయన దృష్టికి తీసుకుపోగా ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం వివరాలు చెప్పాలని వైద్యాధికారులకు సూచించారు. అనంతరం తాడేపల్లి మణిపాల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బి.స్వామి(28), పి.అరుణరావు (39), వేముల సైదులు (40), డి.వెంకటేశ్వరరావు ( 32), దినేష్‌కుమార్ (29), నాగేంద్ర (27), బి.సింగ్ (26)లను పరామర్శించి కుటుంబసభ్యులకు ధైర్యం చెప్పారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఈ ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ అవాల వెంకటేష్ మృతిచెందటం దురదృష్టకరమైన సంఘటనగా పేర్కొన్నారు. గాయపడిన, మృతిచెందిన వారి కుటుంబాల పరిస్థితిని సీఎం చంద్రబాబుకు తెలియజేస్తామని, ప్రభుత్వ పరంగా ఆదుకునేందుకు చర్యలు తీసుకుంటామని వివరించారు. మృతుడి కుటుంబానికి రూ.50 లక్షలు కంపెనీ ఇవ్వటం జరిగిందని, తీవ్రంగా గాయపడిన బాధితుల కుటుంబాలకు తక్షణం రూ.25 లక్షలు, స్వల్పంగా గాయపడిన వారికి రూ.5 లక్షలు కంపెనీ యాజమాన్యం చెల్లించే విధంగా చర్యలు తీసుకుంటామని వివరించారు. భవిష్యత్‌లో ఇలాంటి సంఘటనలు జరగకుండా ఫ్యాక్టరీల్లో తనిఖీలు నిర్వహించేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఘటనపై విచారణ జరిపించి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ఎం.ఎస్.బేగ్, తెలుగుదేశం సీనియర్ నాయకులు తావల దేవదత్తు, కొట్టారు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



## శ్రమదానంతో పాఠశాల కోసం పాక నిర్మాణం

**- గిరిజనుల స్ఫూర్తిపై మంత్రి లోకేష్ హర్షం**

**- తక్షణం పక్కా భవనం నిర్మాణానికి ఆదేశం**

అమరావతి:ఏజెన్సీప్రాంత గిరిజనులు తమ శక్తి మేరకు తమపిల్లలు చదువుకునే పాఠశాలకోసం ఒక పాకను నిర్మించుకోవటంపై రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ హర్షంవ్యక్తం చేశారు. తక్షణం ఆ పాఠశాలకు పక్కా భవనం నిర్మించాలని అధికారులను ఆదేశించారు. ఎక్స్‌లో ఆ విషయాన్ని లోకేష్ పంచుకున్నారు. అల్లూరి జిల్లా మన్యం ప్రాంతంలో ముంచింగి పుట్టు పరిధి కిందుగూడాలో గిరిజనులు శ్రమదానంతో తమ పిల్లలపాఠశాల కోసం ఓపాక నిర్మించుకున్నారు. సోషల్ మీడియాలో పవన్ అనే జర్నలిస్టు దీనిని షేర్ చేశారు. ఇది నా దృష్టికి వచ్చింది. తక్షణమే కిందుగూడాలో పాఠశాలకు ఓ పక్కా భవనాన్ని నిర్మించాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చాను.తమ పిల్లలకు విద్యనుఅందించే బడి కోసం గిరిజనులు చేసిన కృషి అభినందనీయం. ఈ విషయాన్ని సోషల్ మీడియా ద్వారా తెలియజేసిన జర్నలిస్టు పవన్‌కి ధన్యవాదాలు అని లోకేష్ ట్వీట్ చేశారు.

## ఆ అధికారుల పరిస్థితి గుణపాఠం కావాలి: వర్ల

- రామాంజనేయులు, సునీల్, సంజయ్, జవహర్ రెడ్డిలపై తీవ్ర వ్యాఖ్యలు
- బాధ్యతలు విస్మరించి పని చేశారని మండిపాటు



అమరావతి: వైసీపీ ప్రభుత్వ హయాంలో అప్పటి ముఖ్యమంత్రి జగన్‌కు కొందరు సీనియర్ ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు వీరవిధేయులుగా వ్యవహరించారనే విమర్శలు వెల్లువెత్తుతున్న సంగతి తెలిసిందే. అజ్ఞాతంలో ఉన్న పలువురు అధికారులు ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసేందుకు ప్రయత్నిస్తున్నప్పటికీ... వారికి కనీసం అపాయింట్‌మెంట్ కూడా లభించడం లేదు. ఈ క్రమంలో కొందరు అధికారులను ఉద్దేశించి ఎక్స్ వేదికగా టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య తీవ్ర వ్యాఖ్యలు చేశారు. బాధ్యతలు విస్మరించి, విధి నిర్వహణలో నేల విడిచి సాముచేసిన సీనియర్ అధికారులు రామాంజనేయులు, సునీల్ కుమార్, సంజయ్, జవహర్‌రెడ్డి తదితరుల ప్రస్తుత పరిస్థితి జాతీయ స్థాయి భావి అధికారులకు గుణపాఠం కావాలి. వారి ట్రైనింగ్‌లో పాఠ్యాంశాలుగా చేర్చాలి. సమాజానికి మార్గదర్శకులుగా తీర్చిదిద్దాలని వర్ల ట్వీట్ చేశారు.

## రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మృతి

**- ఆగిఉన్న లారీని ఢీకొట్టిన కారు**

**- అక్కడికక్కడే ఇద్దరు మహిళలు, ఓ బాలుడు మృతి**

ద్వారకా తిరుమల: ఏలూరు జిల్లా ద్వారకా తిరుమల మండలం లక్ష్మీనగర్ వద్ద సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మృతిచెందారు. ఉన్న లారీని వేగంగా వచ్చిన కారు ఢీకొట్టిన ఘటనలో ఇద్దరు మహిళలు, ఓ బాలుడు అక్కడికక్కడే మృతి చెందారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... తూర్పు గోదావరి జిల్లా రాజవోలుకు చెందిన రాచబత్తుని భాగ్యశ్రీ (20), రాచబత్తుని నాగనితిన్‌కుమార్ (2), పశ్చిమ గోదావరి జిల్లా భీమవరానికి చెందిన బొమ్మా కమలాదేవి(58) హైదరాబాద్ నుంచి రాజవోలుకు కారులో వస్తున్నారు. ఈ క్రమంలో కారు... మండలంలోని లక్ష్మీనగర్ వద్ద జాతీయ రహదారిపై ఆగి ఉన్న లారీని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందగా... నాగషణ్ముక్, డ్రైవర్ వంశీ తీవ్రంగా గాయపడ్డారు. గమనించిన స్థానికులు క్షతగాత్రులను ఏలూరులోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న భీమడోలు సీఐ రవి కుమార్, ఎస్సై సతీష్ ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించారు. ఈ మేరకు కేసునమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. భాగ్యశ్రీ హైదరాబాద్‌లోని ఓ సాఫ్ట్‌వేర్ కంపెనీలో ఇంటర్వ్యూకి హాజరై తిరిగి స్వగ్రామానికి వెళ్తున్న క్రమంలో ఈ ప్రమాదం జరిగింది.

# నదుల అనుసంధానం రూపకర్త చంద్రబాబు

- ఆయన ముందుచూపునకు నిదర్శనం పట్టిసీమ
- అది ఒట్టిసీమ అన్న జగన్ రాజకీయాలకు అనర్హుడు
- పోలవరం పూర్తయ్యేవరకు కృష్ణాడెల్టాను పట్టిసీమ కాపాడుతుంది
- జలవనరులశాఖ మంత్రి నిమ్మల ఉద్ఘాటన
- పవిత్ర సంగమం వద్ద గోదావరి జలాలకు పూజలు



విజయవాడ: సీఎం చంద్రబాబు దీక్ష, దక్షతకు, ముందుచూపునకు నిదర్శనం పట్టిసీమ ప్రాజెక్ట్ నిదర్శనం అని ఏపీ జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. ఇబ్రహీంపట్టణం సమీపంలోని ఫెర్రీ వద్ద సోమవారం గోదావరి, కృష్ణా నదుల పవిత్ర సంగమం వద్ద మంత్రి పూజలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. నదుల అనుసంధానం ద్వారా కరవు నిర్మూలించవచ్చని దివంగత కేఎల్ రావు చెప్పారని, దానిని అమలు చేసి రైతులకు నీరు ఇచ్చిన దార్శనికుడు చంద్రబాబు అని కొనియాడారు.

గోదావరి నుంచి ఏటా మూడు వేల టీఎంసీలకు పైగా నీరు సముద్రంలోకి వదులుతున్నారని, వృథా అవుతున్న నీటిని కృష్ణాడెల్టా కు మళ్లించిన గొప్పనేత చంద్రబాబు అన్నారు. తద్వారా శ్రీశైలం ప్రాజెక్ట్‌లో ఆదా అయిన నీటిని రాయలసీమకు ఇచ్చి కరవును పారదోలాలని సీఎం చంద్రబాబు భావించారని, పోలవరం పూర్తికి ఆలస్యం అవుతుందనే ఉద్దేశంతో ముందుచూపుతో పట్టిసీమ నిర్మించారని తెలిపారు. మొత్తం 24పంపులను విడతలవారీగా రన్ చేసి ఎనిమిది వేల క్యూసెక్కుల నీరు డెల్టాకు అందిస్తున్నామని చెప్పారు.గోదావరి నీరు వృథా కాకుండా కృష్ణా నదిలో కలపడం గొప్ప విషయమన్నారు.చంద్రబాబు ముందుచూపుతో పది లక్షల ఎకరాలకు సాగు నీరు, ముప్పై లక్షల మందికి తాగు నీరు ఇచ్చారని తెలిపారు. పట్టిసీమ కాదు ఒట్టిసీమ అన్న జగన్ రాజకీయాలకు పనికిరాడన్నారు. కనీసం అవగాహన లేకుండా ప్రాజెక్టులను పూర్తిగా నాశనం చేశారని మండిపడ్డారు. టీడీపీ హయాంలో పట్టిసీమ ద్వారా రైతులకు 50వేల కోట్ల రూపాయల ఆదాయం వచ్చిందని మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు.

అసలు రాజకీయాలకు జగన్ అనర్హుడని, రైతులు, ప్రజల ప్రయోజనాలు పట్టించుకోలేదని మంత్రి నిమ్మల రామానాయుడు ఆరోపించారు. పట్టిసీమ లేక పోతే అసలు కృష్ణా డెల్టా పరిస్థితి ఏమిటో అందరూ ఆలోచన చేయాలన్నారు. పులిచింతల నిండాలంటే శ్రీశైలం, సాగర్ నిండితేనే గానీ నీరు వచ్చే పరిస్థితి లేదన్నారు. పులిచింతలలో 35 టీఎంసీల నీటిని నిల్వ చేసుకుని అత్యవసర సమయాల్లో వినియోగించుకుంటారన్నారు. గత ఐదేళ్లల్లో జగన్ పాలనలో అనాలోచితనిర్ణయాలతో పులిచింతలను కూడా ఎండ పెట్టారని మంత్రి దుయ్యబట్టారు. నేడు కనీసం అర టీఎంసీ నీరు కూడా లేకుండా చేయడం జగన్ అసమర్థ పాలనకు నిదర్శనమన్నారు. ప్రజలను భక్షించే విధంగా జగన్ పాలన సాగిందని, పోల వరం పూర్తి అయ్యే వరకు కృష్ణాడెల్టాని పట్టిసీమ కాపాడుతుందన్నారు. మూడు రోజుల్లో ప్రకాశం బ్యారేజీలో 12 అడుగులకు నీటి మట్టం చేరుతుంద ని, అతరువాత సాగు,తాగు నీటిని కిందకి విడుదల చేస్తామని నిమ్మల రామానాయుడు స్పష్టం చేశారు.

ఎంపీ కేశినేని శివనాథ్ చిన్ని మాట్లాడుతూ.. నదుల అనుసంధానం సృష్టి కర్త సీఎం చంద్రబాబు అని, 2014లోనే ముందు చూపుతో పట్టిసీమ నిర్మాణం చేశారని అన్నారు. కృష్ణాడెల్టాను కాపాడి రైతుల ఇంట్లో పండుగ తెచ్చారని,జగన్ వచ్చాక పట్టిసీమను పడుకోపెట్టి రైతుల నోట్లో మట్టి కొట్టారని తీవ్ర స్థాయిలో విమర్శించారు. ఈ ఐదేళ్లల్లో రైతులు ఇబ్బందులు పడ్డారని, దేవినేని ఉమామహేశ్వరరావు అప్పట్లో ఎంతో కష్టపడి ఈప్రాజెక్టును పూర్తి చేయించారన్నారు. పవిత్ర సంగమం వద్ద గతంలో లాగా హారతులు కార్యక్రమం చేపట్టాలని, పర్యాటక ప్రదేశంగా అభివృద్ధి చేయాలన్నారు. పట్టిసీమతో కృష్ణా డెల్టా సస్యశ్యామలం అవుతుందని,చంద్రబాబు ముందు చూపునకు అన్నదాతల్లో ఆనందం వెల్లి విరుస్తోందని ఎంపీ కేశినేని శివనాథ్ చిన్ని అన్నారు.ఈ కార్యక్రమంలో గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము,మాజీ మంత్రి దేవినేని ఉమ,తదితరులు పాల్గొన్నారు.



### సిమెంట్ ఫ్యాక్టరీ పేలుడు ఘటన..

# మృతుడి కుటుంబానికి రూ.50 లక్షల పరిహారం

- తీవ్రంగా గాయపడ్డవారికి రూ.25 లక్షలు
- స్వల్పగాయాలకు రూ.5 లక్షలు
- సిమెంట్ ఫ్యాక్టరీలో బాయిలర్ పేలుడు చాలా దురదృష్టకరం
- యాజమాన్యం, ప్రభుత్వం నుంచి క్షతగాత్రులకు తక్షణ సాయం
- బాధితులకు నష్టపరిహారంపై త్వరలోనే ముఖ్యమంత్రి ప్రకటన
- మంత్రి వాసంశెట్టి సుభాష్ వెల్లడి

అమరావతి(చైతన్యరథం):ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం బూదవాడ గ్రామంలో ఉన్న అల్ట్రాటెక్ సిమెంట్ కర్మాగారంలో బాయిలర్ పేలిన ఘటన బాధితులను రాష్ట్ర కార్మిక, కర్మాగార, బాయిలర్స్, వైద్య బీమా సేవల శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పరామర్శించారు. సోమవారం విజయవాడలోని మణిపాల్(8 మంది), ఆంధ్రా ఆస్పత్రుల్లో(8 మంది) చికిత్స పొందుతున్న క్షత గాత్రులను పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..సిమెంట్ ఫ్యాక్టరీలో బాయిలర్ పేలిన ఘటన చాలా దురదృష్టకరమన్నారు. మొత్తం 16మంది గాయపడ్డారని, వీరిలో మణిపాల్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఒకరు మరణించారని తెలిపారు.



**మృతుడి కుటుంబానికి రూ.50 లక్షల పరిహారం**

మృతుడి కుటుంబానికి రూ.50 లక్షల పరిహారం అందించేందుకు, మృతుడి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇచ్చేందుకు ఫ్యాక్టరీ యాజమాన్యం అంగీకరించినట్లు వెల్లడించారు. తీవ్రంగా గాయపడ్డవారికి రూ.25 లక్షలు, స్వల్పగాయాలకు రూ.5 లక్షలు పరిహారం ఇచ్చేందుకు యాజమాన్యం అంగీకరించిందన్నారు. బాధితుల కుటుంబసభ్యులకు ప్రమాద సమాచారం పంపించామన్నారు. క్షతగాత్రుల యోగక్షేమాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు అధికారులను ఏర్పాటు చేశామన్నారు. కార్మికులకు ఈఎస్ఐ, ఇన్సూరెన్స్ వంటి పథకాలను సదరు సిమెంట్ ఫ్యాక్టరీ యాజమాన్యం వర్తింపజేస్తున్నదీ లేనిదీ విచారించి వెంటనే చర్యలు తీసుకుంటామన్నారు. క్షతగాత్రులకు యాజమాన్యం, ప్రభుత్వం నుంచి తక్షణ సాయం అందేవిధంగా చర్యలు తీసుకుంటామని చెప్పారు.

**నష్టపరిహారంపై త్వరలోనే ప్రకటన..**

క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందుతోందని, మృతుడు అవుల వెంకటేష్ కుటుంబాన్ని ఆదుకుంటామని అన్నారు. గాయపడినవారిలో స్వామి, అర్జునరావు, గోపీనాయక్ పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపినట్లు పేర్కొన్నారు. పేలుడు ధాటికి సైదా అనే వ్యక్తికి గొంతు వద్ద బలమైన గాయం జరిగిందని,మరో క్షతగాత్రుడు శివనారాయణ కంటి చూపు 95శాతం దెబ్బతిందని వెల్లడించారు. ప్రభుత్వం తరఫున బాధితులందరికీ నష్టపరిహారంపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు త్వరలోనే నిర్ణయం తీసుకుంటారని స్పష్టం చేశారు.

విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్(చిన్ని) బాధితులను పరామర్శించి మాట్లాడుతూ.. ప్రభుత్వం వారిని అన్నివిధాల ఆదుకుంటుందన్నారు. క్షతగాత్రులకు మెరుగైన చికిత్స అందించాలని వైద్యులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో కార్మికశాఖ కమిషనర్ ఎం.శేషగిరిబాబు,విజయవాడ ఆర్డీవో బి.హెచ్.భవానీశంకర్, డీఎంహెచ్‌వో ఎం.సుహాసిని, తదితరులు పాల్గొన్నారు.

# ఇసుకాసురుడు జగన్!


జగన్‌కి
ఆహారం-ఇసుక, గనులు
నీరు-మద్యం
ఫలహారం-భూమి
ఆశయం- విధ్వంసం
పైశాచిక ఆనందం- ప్రజల్ని హింసించడం
లక్ష్యం- లక్షల కోట్ల దోపిడి


ఇసుకాసురుడు
@ 40 వేల కోట్ల దోపిడి


ఇసుకతో లబ్ది పొందే రంగాలు -ప్రజలు
70+ నదులు - రాష్ట్రంలో సమృద్ధిగా ఇసుక
వ్యవసాయం తరువాత ఎక్కువ మందికి ఉపాధి
40 లక్షల మంది నిర్మాణ రంగ కార్మికులకు జీవనోపాధి
125 వృత్తులు - జీవనాధారం


ప్రకృతి ఇచ్చిన సహజ సంపద
భూగర్భ జలాల వృద్ధి
పర్యావరణ సమతుల్యత
నదీ జలాల పరిరక్షణ
మంచినీటి వనరుల సంరక్షణ


టీడీపీ - ఉచిత ఇసుక విధానం
నిర్మాణ రంగానికి చేయూత - లక్షల మందికి ఉపాధి
ఇసుక రీచ్‌లు -డ్వాక్రా మహిళలు, పంచాయితీలకు లబ్ధి
ఉచిత ఇసుక పై దోపిడి అంటూ జగన్ తప్పుడు ప్రచారం
ఉచిత ఇసుకను భారంగా లేకుండా చేస్తానని వాగ్దానం
నేడు జగన్ రూ.40 వేల కోట్ల దోపిడీ


ఇసుక మాఫియాకు బలైన ప్రాణాలు
ప్రమాణ స్వీకారం చేసిన రోజే ఉచిత ఇసుక పాలసీ రద్దు
రోడ్డున పడ్డ 40 లక్షల మంది కార్మికులు
130 కార్మికుల ఆత్మహత్య
ఇసుక మాఫియా - అన్నమయ్య డ్యాం -48 మంది బలి
గుండ్లకమ్మ గేటు కొట్టుకుపోయింది
ఇసుక మాఫియా పై ప్రేమ ప్రాజెక్ట్ ల విధ్వంసం


దోపిడీకే కొత్త పాలసీ
పాలసీ 1 -ఎపిఎండిసి - ఇసుక అమ్మకాలు
పాలసీ 2 -03.05.2021 న జెపి పవర్ వెంచర్స్ అనే బినామీ సంస్థతో ఒప్పందం
రాష్ట్రం 3 ముక్కలు - జెపికే అప్పగింత
టన్ను ధర రూ. 475 గా నిర్ణయం - రూ. 375 ప్రభుత్వానికి, రూ. 100 జెపి వెంచర్స్ కు అని ఒప్పందం


దోపిడీకే కొత్త పాలసీ
ఇసుక తవ్వకం, అమ్మకం, రవాణా వ్యవహారాలు చేసేందుకు సబ్ కాంట్రాక్టర్ గా టర్న్ కీ సంస్థ
వాటాల్లో తేడాలు రావడంతో జూలై 2022లో టర్నీ కి సంస్థను గెంటేసిన ప్రభుత్వం
2022 ఆగస్టు నుంచి వైసీపీ నేతల చేతికి ఇసుక దందా


రాష్ట్రం 3 ముక్కలు
జెపి వెంచర్స్ కు అప్పగింత
Rs. 100
INDIA NON JUDICIAL
Srikakulam, Vizianagaram, Visakhapatnam & East Godavari
Pakage : 1
West Godavari, Krishna, Guntur, Prakasham
Pakage : 2
Nellore, Anantapur, Chittoor, Kurnool & Kadapa
Pakage : 3


నిబంధనలు గాలికి...
పర్యావరణానికి తూట్లు
ఇసుక రీచ్ లో 1 మీటరు కంటే లోతు తవ్వరాదు
నీటి లోపల ఇసుక తవ్వకాలు చేపట్టకూడదు
అనుమతులకు మించి, సరిహద్దులు మీరి తవ్వకాలు జరపరాదు
నదీ గర్భంలో భారీ యంత్రాలను ఉపయోగించరాదు
నదీ ప్రవాహాలకు అడ్డంగా రోడ్లు నిర్మించరాదు
వర్షాకాల సమయంలో నదిలో తవ్వకాలు జరపరాదు
కానీ ఒక్క నిబంధన కూడా పాటించకుండా కోట్ల టన్నుల తవ్వకాలు

# ఇసుకాసురుడు జగన్!

## ఎన్జీటీ అదేశాలు ధిక్కరణ

JAIPRAKASH POWER VENTURES LIMITED

- జెపి వెంచర్స్ ఒప్పందం:- 03.05.2021
- ఒప్పందం ముగిసిన తేదీ:- 02.05.2023
- అక్రమ తవ్వకాలను వెంటనే నిలిపివేయాలని NGT తీర్పు:-23.03.2023
- NGT తీర్పు ఆధారంగా అన్ని రకాల అనుమతులు రద్దు
- స్టేట్ లెవల్ ఎన్విరాన్మెంట్ ఇంపాక్ట్ అసెస్మెంట్ అధారిటీ (SEIAA) ఉత్తర్వులు :- 24.04.2023

## ఎన్జీటీ అదేశాలు ధిక్కరణ

- NGT అదేశాలను తప్పించుకునేందుకు సుప్రీం కోర్టుకు రాష్ట్ర ప్రభుత్వం
- NGT ఆదేశాలపై స్టే కు నిరాకరించి...తవ్వకాలపై నిషేధాన్ని ఆమోదించిన సుప్రీం:-14.07.2023
- చిత్తూరులో మాత్రమే తవ్వకాలు నిలిపివేత అంటూ NGT తీర్పుకు వక్ర భాష్యం
- అక్రమ తవ్వకాల కొనసాగడం పై మళ్లీ NGTకి పిటిషనర్లు
- రాష్ట్ర ప్రభుత్వ వక్రీకరణపై NGT ఆగ్రహం...రాష్ట్ర వ్యాప్తంగా నిషేధంపై మరో సారి ఆదేశాలు:02.08.2023

## నాలుగున్నరేళ్లలో.. రూ. 40 వేల కోట్ల ఇసుక దోపిడీ

- ఏడాదికి 2 కోట్ల టన్నులు ఇసుక తవ్వకాలకు అనుమతి (ప్రభుత్వ ప్రకటన ప్రకారం)
- అధికారికంగా 110 , అనధికారికంగా 500 పైగా రీచ్ లలో ఇసుక దోపిడీ
- ఈ లెక్కన నాలుగున్నర ఏళ్లలో అనధికారికంగా 40 కోట్ల టన్నుల తవ్వకాలు
- బ్లాక్‌లో టన్ను రూ.1000 చొప్పున 40 కోట్ల టన్నులకు రూ.40 వేల కోట్ల దోపిడీ
- పేదల కడుపుకొట్టి...40 వేలకోట్లు దోచుకున్న జగన్ రెడ్డి, పెద్దిరెడ్డి, J-గ్యాంగ్

## ఉసురు తీసిన జగన్ దోపిడీ

- ఉపాధి దెబ్బతిని కార్మికుల ఆత్మహత్యలు
- ఇసుక మాఫియాకు మోసాలకు ఎందరో బలి
- పశ్చిమ గోదావరిలో ప్రేమ్ రాజ్ ఆత్మహత్య
- నెలకు 35 కోట్లు జె ట్యాక్స్ చెల్లించలేక సూసైడ్
- కడప జిల్లాలో జగన్ బంధువు వీరారెడ్డి కి కప్పం కట్టలేక నారాయణ రెడ్డి ఆత్మహత్యాయత్నం
- రాజమండ్రి లో దళిత యువకుడికి వరప్రసాద్ పై పోలీస్ స్టేషన్ లో శిరోముండనం




## ప్రశ్నిస్తే వేధింపులు - అట్రాసిటీ కేసులు

- జగన్ ఇసుక దోపిడీపై NGT లో పిటీషన్లు వేసిన వారికి వేధింపులు అక్రమల కేసులు పెట్టి వేటాడుతున్న రాష్ట్ర ప్రభుత్వం

**1. దండా నాగేందర్**
అట్రాసీటి, హత్యాయత్నం కేసులు, ఇల్లు కూల్చివేత నోటీసులు వేధింపులు భరించలేక నాగేందర్ తండ్రి ఆత్మహత్య

**2. కంచేటి సాయి**
పిడి యాక్ట్ కింద అక్రమ అరెస్టు, సొంత భూములు ప్రభుత్వ భూములు అంటూ బోర్డులు, కుటుంబ సభ్యులకు బెదిరింపులు

## కోర్టు తీర్పును ధిక్కరించి తవ్వకాలు


(vii) In view of the violations cited above, an interim compensation of Rs. 18 crores i.e. Rs. 1 Crore for each of the Environmental Clearance issued, is levied and this will be subsumed in the Environmental Compensation to be arrived by the Committee constituted by this Tribunal in para (ii). In case the Environmental Compensation arrived is less than the interim compensation levied by this Tribunal, the interim compensation will become final.

(viii) The above interim compensation is payable by the project proponent to the Central Pollution Control Board within a period of 03 months. Upon payment, the said amount may be defrayed by the Central Pollution Control Board for remediation of sites and restoration of Araniyar riverine/lake ecology including pollution abatement measures.

- **NGT తీర్పు(23/03/2023)**

ఇసుక తవ్వకాల్ని వెంటనే నిలిపివేసి, సెమీ మెకనైజ్డ్ ని సమీక్షించి ఒక్కో ఈసీకి రూ.కోటి చొప్పున (400 ఈసీలకుపైన ) జరిమానా విధించి నదీ గర్భం అభివృద్ధి ఉపయోగించాలి.

## దొంగ బిల్లులతో దోపిడీ




ఇచ్ఛాపురం నుండి తడ వరకు అన్నీ దొంగ బిల్లులే

## జొన్నాడలో అక్రమాల గుట్టురట్టు



## తవ్వుకో. దోచుకో.దాచుకో.



సియం జగన్ రెడ్డి ఇంటికి కూతవేటు దూరంలో గుండిమెడలో 3 లక్షల మెట్రిక్ టన్నులకు పైగా ఈసీ లేకుండా అక్రమంగా త్రవ్వకం

అచ్చంపేట మం. కొత్తపల్లిలో 3 లక్షల మెట్రిక్ టన్నులకు పైగా ఈసీ లేకుండా అక్రమంగా త్రవ్వకం.

ఇలా రాష్ట్రంలో అనుమతి లేని కొన్ని వందలాది డంప్ లలో లక్షలాది టన్నుల అక్రమ ఇసుక

## అంతటా అడ్డగోలు, అక్రమాలు



# ఇసుకాసురుడు జగన్!




అనకొండ జగన్ రెడ్డి..ఇసుక కొండలు
ఇసుకా సురుడు


అంతటా అడ్డగోలు, అక్రమాలు
ఇసుకా సురుడు


అంతటా అడ్డగోలు, అక్రమాలు
ఇసుకా సురుడు


అంతటా అడ్డగోలు, అక్రమాలు
ఇసుకా సురుడు


ఇసుకాసురులు
రాజధాని అమరావతి పరిధిలో
ఇసుక నిల్వలు
వరద నీటిలో 132 ఇసుక లారీలు
తోడేళ్ల గుంపు
కోర్టు ఆదేశాలను పట్టించుకోకుండా
నదికి రెండువైపులా వైసీపీ ఇసుక మాఫియా


ఇసుకాసురులు
అన్నమయ్య జిల్లా
ఆంధ్ర టు కర్నాటక
నందలూరు మం. ఆడపూర్ వద్ద చెరువును తలపించేలా
వైకాపా అక్రమ ఇసుక తవ్వకం


ఇసుకాసురులు
చిత్తూరు జిల్లా
అంతా మా ఇష్టం!
ఇసుక దోపిడీ
ఎన్జీటీ, సుప్రీం కోర్టు ఆదేశాలను పట్టించుకోకుండా
జిల్లాలో వైసీపీ ఇసుక మాఫియా


ఇసుకాసురులు
తూర్పు గోదావరి జిల్లా
ఇసుక తవ్వేద్దు
దోపిడీ
అడిగేదెవడు..
ఆపేదెవడు!
వేమగిరి, గాయత్రీ ర్యాంప్, బల్లిపాడు ర్యాంప్‌లలో
వైసీపీ ఇసుక మాఫియా


ఇసుకాసురులు
ఉమ్మడి గుంటూరు జిల్లా
కొల్లిపర మం. మున్నంగి రీచ్ నుండి వైసీపీ అక్రమ రవాణా


ఇసుకాసురులు
కడప జిల్లా
తవ్వుకో.. అమ్ముకో..!
ఇసుక మింగేస్తున్నారు
ఇసుక కోసం.. నదిలోనే అడ్డంగా దారి
ఇసుకాసురులు
చెన్నూరు బ్రిడ్జ్, సంఘమేశ్వరాలయం వద్ద అక్రమ ఇసుక తవ్వకం

# ఇసుకాసురుడు జగన్!















## ఈ ప్రశ్నలకు జగన్ సమాధానం చెప్పాలి.

ఇసుకాసురుడు

1. ఈ నాలుగున్నరేళ్లలో ఇసుక తవ్వింది ఎంత...ప్రభుత్వ ఆదాయం ఎంత ?
2. జీఎస్టీ ఎంత చెల్లించారు....ఏ సంస్థ పేరున చెల్లించారు ?
3. రాష్ట్రంలో ఉన్న శాండ్ స్టాక్ పాయింట్లు ఎన్ని...వాటిలో ఉన్న స్టాక్ ఎంత?
4. ఎన్విరాన్మెంట్ క్లియరెన్స్ (ఇసి) ఉన్న రీచ్ లు ఎన్ని....ఎన్ని మెట్రిక్ టన్నుల తవ్వకాలకు అనుమతి ఇచ్చింది?
5. NGT ఆర్డర్ ప్రకారం SEIAA ఈసీలను రద్దు చేయడం నిజంకాదా?
6. NGT ఆర్డర్ పై సుప్రీం కోర్టుకు వెళ్లినా స్టే నిరాకరించలేదా ?

## ఈ ప్రశ్నలకు జగన్ సమాధానం చెప్పాలి.

ఇసుకాసురుడు

7. NGT ఆర్డర్ అమలు పరచడం లేదని వేసిన ఎగ్జిక్యూటివ్ పిటిషన్ లో ప్రభుత్వాన్ని NGT తప్పు పట్టింది వాస్తవం కాదా?
8. కమిషన్ ప్రతి నెలా రూ.35 కోట్లు చెల్లించ లేక పశ్చిమ గోదావరి జిల్లాలో ప్రేమరాజ్ ఆత్మహత్య నిజం కాదా?
9. ఒప్పందాలు లేకపోయినా రాష్ట్రంలో నేడు ఇసుక త్రవ్వకాలు చేస్తుంది ఎవరు ?
10. 48 గంటల్లో రాష్ట్ర ప్రభుత్వం ఇసుక దోపిడీ పై సమాధానం చెప్పాలి.

**ఇసుక ప్రజల సంపద**

## జగన్ అక్రమాస్తుల కేసులో

# నిమ్మగడ్డ ప్రసాద్‌కు చుక్కెదురు

**క్వాష్ పిటిషన్ కొట్టేసిన తెలంగాణ హైకోర్టు**

హైదరాబాద్:జగన్ అక్రమాస్తుల కేసు నిందితుడు, పారిశ్రామికవేత్త నిమ్మగడ్డ ప్రసాద్‌కు తెలంగాణ హై కోర్టులో చుక్కెదురైంది. వాన్‌పిక్ ఛార్జిషీట్ నిందితుల నుంచి నిమ్మగడ్డ ప్రసాద్‌ను తొలగించేందుకు న్యాయ స్థానం నిరాకరించింది. నిమ్మగడ్డ ప్రసాద్ వేసిన క్వాష్ పిటిషన్‌ను కొట్టివేస్తూ జస్టిస్ కె.లక్ష్మణ్ సోమవారం తీర్పు వెల్లడించారు. కేసు నుంచి తొలగించాలని కోరుతూ సీబీఐ కోర్టులో డిశ్చార్జి పిటిషన్ వేసుకోవ డానికి అనుమతినిచ్చింది. నిమ్మగడ్డ డిశ్చార్జి పిటిషన్ వేస్తే ఈ తీర్పును పరిగణనలోకి తీసుకోకుండా స్వతంత్రంగా నిర్ణయం తీసుకోవాలని సీబీఐ కోర్టుకు తెలంగాణ హైకోర్టు తెలిపింది. ఉమ్మడి రాష్ట్రంలో గుంటూరు, ప్రకాశం జిల్లాల్లో వాన్ పిక్ ప్రాజెక్టు పేరిట వైఎస్ రాజశేఖరరెడ్డి సర్కారు సుమారు 13వేల ఎకరాల భూములను కేటాయించింది. వాన్ పిక్ ప్రాజెక్టు ముసుగులో నిమ్మగడ్డ ప్రసాద్ సుమారు 1426 కోట్ల రూపాయల విలువైన భూములను కేవలం 165 కోట్ల రూపాయలకే దక్కించుకున్నారని సీబీఐ అభియోగం. ప్రతిఫలంగా జగన్‌కు నిమ్మగడ్డ ప్రసాద్ 854 కోట్ల రూపాయల లంచం ఇచ్చారని ఛార్జిషీట్‌లో దర్యాప్తు సంస్థ వెల్లడించింది. నిమ్మగడ్డ ప్రసాద్‌తో పాటు ఛార్జిషీట్‌లోని నిందితులపై సీబీఐ కోర్టు విచారణ జరుపుతోంది.

అయితే తన పేరు తొలగించాలంటూ నిమ్మగడ్డ ప్రసాద్ వేసిన క్వాష్ పిటిషన్‌పై హైకోర్టులో సుదీర్ఘ వాదనలు జరిగాయి. వాన్ పిక్ కుట్రలో నిమ్మగడ్డ ప్రసాద్‌దే కీలక పాత్ర అని సీబీఐ వాదించింది. సుమారు 280 మంది సాక్షుల వాంగ్మూలాలు, వెయ్యి కి పైగా డాక్యుమెంట్లను పరిశీలించిన తర్వాతే సీబీఐ కోర్టు అభియోగాలను స్వీకరించిందని వివరించింది. నిమ్మగడ్డ ప్రసాద్ సుమారు 900 ఎకరాలను ఇతరుల కు అమ్మి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేశారని సీబీఐ తెలిపింది. ముడుపులను జగన్ కంపెనీల్లో పెట్టుబడు లుగా మళ్లించినందుకే వాన్ పిక్ ప్రాజెక్టును, రాయితీ లను కల్పించారని వాదించింది.

జగన్ కంపెనీల్లో పెట్టుబడులకు, వాన్‌పిక్ ప్రాజెక్టుకు సంబంధం లేదని నిమ్మగడ్డ ప్రసాద్ వాదించారు. వాన్‌పిక్ ప్రాజెక్టు కోసం భూములు ఉచితంగా పొందలేదని, 13 వేల ఎకరాలు కొనుగోలు చేసినట్లు తెలిపారు. రైతులకు ప్రభుత్వం నిర్ణయించిన ధరకన్నా ఎక్కువే చెల్లించామని వాదించారు. వాన్‌పిక్ ప్రాజెక్టులపై ప్రభుత్వం, రస్ అల్ ఖైమా ఎలాంటి ఫిర్యాదు చేయలేదని, సీబీఐ ఊహాజనితంగా అభియోగాలు మోపిందని నిమ్మగడ్డ వాదించారు. గతంలో ఇరువైపుల వాదనలు విని తీర్పు రిజర్వ్ చేసిన తెలంగాణ హైకోర్టు, నిమ్మగడ్డ ప్రసాద్ క్వాష్ పిటిషన్ కొట్టివేస్తూ సోమవారం తీర్పు వెల్లడించింది.



వాన్ పిక్ చార్జిషీట్‌లో విశ్రాంత ఐఆర్ఎస్ అధికారి కేవీ బ్రహ్మానందరెడ్డి డిశ్చార్జి పిటిషన్‌ను కూడా గతంలో హైకోర్టు కొట్టివేసింది. నిందితుల జాబితా నుంచి వాన్ పిక్ ప్రాజెక్టు పేరును తెలంగాణ హైకోర్టు తొలగించగా, సీబీఐ సుప్రీంకోర్టును ఆశ్రయించింది.

# విద్యాభివృద్ధితోనే ముస్లింకు సామాజిక సాధికారిత గుర్తింపు

## - మదర్సా పాఠశాలను ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు



చిలకలూరిపేట (చైతన్యరథం): విద్యారంగంలో రాణించడం ద్వారానే ముస్లింల సామాజిక సాధికారిత, గుర్తింపు స్వప్నాలను సాధ్యమైనంత వేగంగా సాకారం చేసుకోవచ్చునని మాజీమంత్రి, తెలుగుదేశంపార్టీ సీనియర్ శాసనసభ్యుడు ప్రత్తిపాటి పుల్లారావు వ్యాఖ్యానించారు. ముస్లిం సమాజంలో ఉన్న పేదరికం, వెనకబాటు సహా అనేక సమస్యలకు విద్యతో సరైన పరిష్కారమన్నారు. ఆ దిశగా అవసరమైన పూర్తి సహాయ సహకారాలు ముఖ్యమంత్రి చంద్రబాబు, ప్రజాప్రభుత్వం నుంచి వారికి అందుతాయని తెలిపారు. ఆదివారం చిలకలూరిపేట జీనత్ ఏ మదర్సా ఇంగ్లీష్ మీడియం పాఠశాలను ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు ప్రారంభించారు. విద్యార్థులకు పాఠ్య పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎవరూ తీసుకోలేని, ఎవరూ నష్టం చేయలేని శాశ్వత అవకాశాలను అందించేది చదువు ఒక్కటే అన్నారు. అక్షరానికి విలువనిచ్చే ఏ సమాజంలో అయినా సామాజిక సమస్యలు వాటంతటవే అంతర్థానం కావాల్సిందేనన్నారు. అది గమనించే మొదట్నుంచీ కూడా రాష్ట్రంలో ముస్లింలకు, వారి విద్య, ఉపాధి అవకాశాలకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్న ఏకైక పార్టీ తెలుగుదేశం మాత్రమేనని పేర్కొన్నారు. వారు కూడా తెలుగుదేశంతో ఆ ఆత్మీయ అనుబంధం పెంచుకున్నారన్నారు.

ఇటీవలి ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా కూడా ముస్లిం ప్రాబల్యం నియోజక వర్గాల్లో దాదాపుగా తెలుగుదేశం పార్టీ ఘన విజయం అందుకోవడమే అందుకు నిదర్శనమన్నారు. రాష్ట్ర ప్రయోజనాలు, వైసీపీ లాంటి అరాచకశక్తిని తరిమికొట్టాల్సిన చారిత్రక అవసరంతో ఎన్డీయేలో తెలుగుదేశం చేరడాన్ని ప్రత్యర్థులు ఎంతగా దుష్ప్రచారం చేయాలని చూసినా ముస్లిం, మైనారిటీలంతా చంద్రబాబు నాయకత్వాన్ని నమ్మి చారిత్ర విజయం అందించారన్నారు. రాష్ట్రంలో ముస్లింలు నిర్ణాయకశక్తులుగా ఉన్న 40 స్థానాల్లో ఏకంగా 38 తెలుగుదేశమే గెలుచుకుని, వైసీపీ తప్పుడు ప్రచారాలకు ముఖంపై కొట్టినట్లు సమాధానం చెప్పామన్నారు. గడిచిన అయిదేళ్లుగా జగన్ ముస్లింలకు రద్దు చేసిన సంక్షేమపథకాల పునరుద్ధరణ దిశగా ముఖ్యమంత్రి చర్యలు తీసుకుంటున్నారని అన్నారు.

# ఉచిత ఇసుకతో ప్రతి పేదవాడి ఇంట పండుగే

## - ఎమ్మెల్యే బండారు సత్యానందరావు

కొత్తపేట (చైతన్యరథం): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభిస్తున్న ఈ ఉచిత ఇసుక విధానం రావులపాలెం మండలం మల్లాయిదొడ్డి గ్రామంలో ఉచిత ఇసుకు స్టాక్ పాయింట్ ని ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ... ఈ ఉచిత ఇసుక విధానం ప్రతి భవన నిర్మాణ కార్మికుడి ఇంట, సొంత ఇంటి కల నెరవేర్చుకోవాలని ఎదురు చూస్తున్న ప్రతి పేదవాడి ఇంట ఒక పండగ వాతావరణం సృష్టిస్తుందన్నారు. ఈ రాష్ట్రంలో ప్రకృతి సిద్ధంగా ఏర్పడిన సహజ వనరుల పై హక్కులను ప్రజల పరం చేయడమే లక్ష్యంగా ఈ ఉచిత ఇసుక విధానాన్ని మన ప్రభుత్వం తీసుకువచ్చిందన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఎన్జీటీ ఎన్నోసార్లు ఆంక్షలు విధించిన వేటిని లెక్కచేయకుండా అక్రమ రీతిలో ఇసుకను కొల్లగొట్టారని ఆయన మండిపడ్డారు. ఆ ధనాన్నంత వైసీపీ నాయకులు తమ జేబుల్లో వేసుకున్నారు. సామాన్యుడికి గుప్పెడు ఇసుక దొరకని పరిస్థితి గత ఐదేళ్లు ఈ రాష్ట్రంలో నెలకొందన్నారు. ఇటువంటి సందర్భంలో రాష్ట్ర ఖజానాకి కొంత నష్టం కలిగినా, ప్రజలకు మరీ ముఖ్యంగా భవన నిర్మాణ కార్మికులకి ఉపాధి లభించడానికి, అలాగే దినసరి కూలీలకు ఉపాధి లభించడానికి దోహదం చేస్తుందన్న సదుద్దేశంతో ఈ ఉచిత ఇసుక విధానాన్ని ప్రభుత్వం అమలు చేస్తుందని సత్యానందరావు అన్నారు.

ప్రస్తుతానికి గనుల శాఖ అధికారులు మొత్తం 43 లక్షల టన్నుల ఇసుక ఉన్నట్లు ప్రాథమికంగా నిర్ధారించారు. ప్రజలే నేరుగా డిపో వద్దకు లారీ, ట్రాక్టర్ వంటి వాహనాలు తీసుకొని వచ్చి ఇసుకను తీసుకెళ్లవచ్చని ఆయన



తెలియజేశారు. ఇసుక అవసరం ఉన్నవారు ఆన్‌లైన్‌లోనే బుక్ చేసుకునే ఏర్పాటు చేస్తున్నారు. ప్రభుత్వానికి ఇసుక మీద ఎటువంటి రాబడి లేకుండా కేవలం నిర్వహణ చార్జీలు, సీనరేజీ చార్జీలకు మాత్రమే ఇసుక అందిస్తుంది. సీనరేజీ చార్జీలు సైతం గ్రామపంచాయతీలకు అప్పగించే ఏర్పాట్లు ప్రభుత్వం చేసిందని తెలిపారు. దీంతో స్థానిక సంస్థలు బలోపేతం అవుతాయి. గత ప్రభుత్వంలో ఆర్థిక సంఘం నిధులు సైతం పంచాయితీలు ఖాతాల నుంచి మళ్లించడం చూసాం. స్థానిక సంస్థల్ని నిధులు లేకుండా చేసి నీరసించిపోయేలా చేసింది వైసీపీ ప్రభుత్వం. మళ్లీ వాటిని బలోపేతం చేయాలన్నదే కూటమి ప్రభుత్వం లక్ష్యం. ఈ కార్యక్రమం లో ఆర్డీఓ జివివి సత్యనారాయణ, మైన్స్ ఎ డి సాయిరామ్ సింగ్, జనసేన ఇంచార్జ్ బండారు శ్రీనివాస్, అకుల రామకృష్ణ, బండారు సంజీవ్, కూటమి నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సామాన్యుడికి ఊతమిచ్చేలా ఉచిత ఇసుక విధానం

## - ఉచిత ఇసుక ట్రాక్టర్ల ర్యాలీ ప్రారంభించిన టీడీపీ నేతలు

విజయవాడ (చైతన్యరథం): రాష్ట్రంలో పాత ఇసుక విధానం రద్దు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం సామాన్యుడికి ఎంతో లబ్ధి కలుగుతోందని, ఉచిత ఇసుక అందుబాటులోకి రావడంతో లక్షలాది మంది భవన నిర్మాణ కార్మికులు, భవన నిర్మాణ ధారులు, అనుబంధ రంగాలకు ఎంతో ఉపయోగ కరంగా ఉంటుందని టీడీపీ నేత ఎమ్ఎస్ బేగ్, ఎన్టీఆర్ జిల్లా మీడియా కోఆర్డినేటర్ యేరుపాటి రామయ్య వ్యాఖ్యానించారు. సోమవారం పశ్చిమ నియోజకవర్గం లోని భవానీపురం శివాలయం సెంటర్ నందు ఉచిత ఇసుక పథకం కింద బుక్ చేసుకున్న లబ్ధిదారుల ట్రాక్టర్ల ర్యాలీ ప్రారంభించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ... పేద, మధ్య తరగతి వర్గల ప్రజలకి ఊతమిచ్చేలా ప్రవేశపెట్టిన పథకం ఇదన్నారు. నాడు వైసీపీ ప్రభుత్వంలో దోచుకోవడం దాచుకోవడం ముఖ్యంగా భవన నిర్మాణ కార్మికులు ఉపాధి లేక



రోడ్డునపడి వలసలు వెళ్లారని అన్నారు. వైసీపీ పాలనలో ప్రజల బాగోగులు మరిచిపోయారని, నేడు టీడీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యంగా బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి ఎన్డీయే ప్రభుత్వంతో కలిసి ముఖ్య పాత్ర పోషిస్తుందన్నారు. భవన కార్మికులకు 365 రోజులు పనులు కల్పించడమే ధ్యేయంగా నారా చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ కృషి చేస్తున్నారని, కార్మికులకు కుటుంబాలు సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సారెపల్లి రాధాకృష్ణ, నెలకుర్తి వెంకట్రావు, పెద్ది సతీష్ భాను, అవుల ప్రసాద్, సీత చంద్రశేఖర్, తెలుగు యువత కాశీ , కునపరెడ్డి నాగ భూషణం, చరణ్, నాయుడు, బురా కనకారావు, అలీ, సాయి సుధాకర్, రావిళ్ళ రమేష్, అబ్దుల్ సత్తార్, నజీబ్ , టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# వికలాంగుల సమస్యలు పరిష్కరిస్తాను

## - గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే గళ్ళా మాధవి



గుంటూరు (చైతన్యరథం): పశ్చిమ నియోజకవర్గంలో గత ప్రభుత్వ అసమర్థ పాలనలో భాగంగా లబ్ధిదారులను వివిధ కారణాలను చూపి తొలగించటం హేయమయిన చర్య అని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యురాలు గళ్ళా మాధవి వ్యాఖ్యానించారు. మంగళవారం గళ్ళా మాధవి కార్యలయంలో ప్రజాసమస్యలు, వినతి పత్రాల స్వీకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భముగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి దృష్టికి ప్రజాసమస్యలతో పాటు పెన్షనల తొలగింపు వినతిపత్రాలు అధికంగా వచ్చాయని, వికలాంగుల పెన్షన్‌కు 300 యూనిట్ల బిల్లులను సాకుగా చూపారని, ఇది ఏ మాత్రం సమంజసం కాదని, సమాజంలో వికలాంగులు అనేక సవాళ్ళను ఎదురుకుకుంటూ జీవనం సాగిస్తున్నారని, వారికి చేయూత అందించే బాధ్యత ప్రభుత్వాలదే అని, దానికి తమ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు కట్టుబడి పెన్షన్‌ను రూ.6000 చేసి వారికి అండగా నిలబడ్డారని, త్వరలోనే తొలగించిన పెన్షన్లను పరిశీలించి, అర్హులైన వారికి ఖచ్చితంగా న్యాయం చేస్తామని గళ్ళా మాధవి హామీనిచ్చారు.

# ప్రజా ప్రభుత్వంపై జగన్ విమర్శలు సరికాదు

## - టీడీపీ ఎస్టీ సెల్ రాష్ట అధ్యక్షులు ఎం.ధారు నాయక్



విజయవాడ (చైతన్యరథం): రాష్ట్రంలో ప్రజల ఆశలకు అనుగుణంగానే చంద్రబాబు పాలన ఉంటుందని. గడిచిన ఐదేళ్లలో రాష్ట్రం సర్వనాశనం అయిందని వైసీపీ నాయకుడు జగన్‌రెడ్డి ఉడత ఊపులకు ఎవరు భయపడరని, ఎన్నికల ఫలితాలు వచ్చి రెండు నెలలు కూడా గడవలేదు అప్పుడే చంద్రబాబుపై ఏడుపులు పెడబొబ్బలతో పిల్లిశాపాలు పెట్టడం మానుకోవాలని టీడీపీ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు ఎం.ధారునాయక్ వ్యాఖ్యానించారు దశాబ్దంగా పెండింగ్‌లో ఉన్న రాష్ట్ర విభజన సమస్యలతో పునర్విభజన చట్టంలోని అంశాలపై ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశం జరుగుతుంటే తట్టుకోలేని జగన్ అవాకులు చవాకులు పేలుతున్నారని అన్నారు వైసీపీ ఐదేళ్ల పాలనలో రాష్ట్రం అరాచక శక్తులతో పేట్రేగిపోయిందని తాడేపల్లి ప్యాలెస్‌లో కూర్చొని పరదాలు కట్టుకొని లక్షల కోట్లు దోపిడీ చేసి రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన జగన్... ఇప్పుడు నీతులు మాట్లాడడం చూస్తుంటే ప్రజలు నవ్వుకుంటున్నారు. ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యమిస్తూ... ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్న ముఖ్యమంత్రిపై చేతకాని మాటలు మాట్లాడటం సరికాదు. ఇచ్చిన మాట ప్రకారం జులై నెల ఒకటో తేదీన అవ్వ తాతలకు 4వేల రూపాయల పెన్షన్‌ను అందించి మరోసారి పేదల ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ప్రజల గుండెల్లో నిలిచిపోయరు. టీడీపీ ప్రభుత్వం ఏర్పడి నెలరోజులు గడిచిన టీడీపీ నాయకులపై అరాచకాలు సృష్టిస్తూనే ఉన్నారు. అయినా సరే మా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చట్టపరంగానే చర్యలు తీసుకుంటున్నారే తప్ప ప్రతి చర్యకు ఏమాత్రం పాల్పడలేదు ఇది టీడీపీ ప్రభుత్వ నిదర్శనం. ఎలాంటి అరాచకాలను ప్రోత్సహించిన తగినమూల్యం చెల్లించుకోవడం తప్పవని హెచ్చరిస్తున్నాను.

# బాబు చెప్పాడంటే చేస్తాడంతే

## - ఉచిత ఇసుక విధానం ప్రారంభంపై టీడీపీ నేతల హర్షం



మంత్రాలయం (చైతన్యరథం): బాబు చెప్పాడంటే చేస్తాడంతేనని టీడీపీ నేత ఎన్. రామ కృష్ణారెడ్డి వ్యాఖ్యానించారు. ఎన్నికల హామీల్లో భాగంగా ఉచిత ఇసుక విధానం అమలు చేసి చూపించారని తెలిపారు. జగన్ హయాంలో ఇసుక దందాలతో సామాన్యులకు ఇసుక దొరకని పరిస్థితి ఉండేది కాదని, ప్రజలకు నేడు ఉచిత ఇసుక దొరుకుందన్నారు. ఇసుక లోడింగ్ కోసం, రవాణా ఛార్జీలు పెట్టుకుంటే చాలు అంటూ ప్రభుత్వం ప్రకటించడం హర్షించదగ్గ విషయమన్నారు.

సోమవారం కౌతాళం మండలంలోని గుడికంబలి ఇసుక రీచ్ దగ్గర చంద్రబాబు ప్రవేశపెట్టిన ఉచిత ఇసుక హామీని అమలు చేస్తూ కూలీలతో కలిసి ట్రాక్టర్లలో ఇసుక ను నింపారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చైతన్యరథం

# ఉచిత ఇసుక పాలసీ ప్రజా ప్రభుత్వం పేదలకు ఇచ్చే కానుక

**- నియోజకవర్గ ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్**

పెదకూరపాడు (చైతన్యరథం): ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉచిత ఇసుక పాలసీ ప్రవేశ పెట్టడం గొప్ప నిర్ణయమని, ఉచిత ఇసుక పాలసీ ప్రజా ప్రభుత్వం పేదలకు ఇచ్చే కానుక అని పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ అన్నారు. నియోజకవర్గ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ..చంద్రబాబు ప్రవేశపెట్టిన ఉచిత ఇసుక పాలసీతో సామాన్యులకు భారీ ఊరట లభించిందని పేదల సొంతింటి కల తీరనుంది అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీని చంద్రబాబు అధికారంలోకి వచ్చి నెల రోజుల్లోపే అమల్లోకి తెచ్చారన్నారు. ఉచిత ఇసుక పాలసీ అమలు చేస్తూ జీవో నెంబర్ 43 విడుదల చేయడం బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి మరియు రాష్ట్ర ప్రగతికి బాటలు వేస్తుందన్నారు. నాణ్యమైన ఇసుక ప్రజలకు అందుబాటులో ఉంచాలన్నదే తెలుగుదేశం విధానం అన్నారు. పారదర్శకత, ముందుచూపుతో ఇసుక పాలసీని



రూపొందించడం జరిగిందన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఇసుక మాఫియాని నడిపించిందని, ఒక్క ఇసుక కుంభకోణం ద్వారానే 50 వేల కోట్లకు పైగా కొల్లగొట్టారన్నారు. వైసీపీ నేతలు స్వయంగా ఇసుకాసుర అవతారం ఎత్తి దోచుకున్నారన్నారు. గతంలో పేదలు ఇల్లు కట్టుకోవడానికి 5 లక్షల ఖర్చు అయితే అందులో ఇసుక కొనడానికే 3 లక్షల వరకు ఖర్చు పెట్టాల్సిన పరిస్థితి ఉండేది అన్నారు. నేడు ఉచిత ఇసుక పాలసీతో పేదలకు సగానికి పైగా భారం తగ్గుతుందన్నారు. గతంలో గృహ నిర్మాణ శాఖకు సహఫరాల పేరుతో 98 లక్షల టన్నుల ఇసుక ని జగన్ అండ్ కో మింగేశారన్నారు.

జగన్ బినామీ సంస్థ జేపీ వెంచర్స్ చెల్లించాల్సిన మొత్తం 800 కోట్లు మినహాయించి ప్రజాధరాన్ని దారాదత్తం చేశారన్నారు. వైసీపీ నేతలు మింగేసిన ఇసుకతో దాదాపు పది లక్షలకు పైగా ఇల్లు కట్టొచ్చు అంటే వారి అవినీతి ఏ స్థాయిలో చేశారు అనేది అర్థం చేసుకోవచ్చు అన్నారు. అక్రమ ఇసుక తవ్వకాలను నిరోధిస్తూ రాష్ట్ర ప్రజల ప్రగతే ధ్యేయంగా ఉచిత ఇసుక పాలసీ రూపొందించామన్నారు. సుప్రీంకోర్టు,హైకోర్టు, ఎన్జీటీ నిబంధనలు అనుగుణంగా పర్యావరణ పరిరక్షణ దెబ్బతినకుండా ప్రజలందరికీ ఉచిత ఇసుక అందిస్తామన్నారు.

## విద్యార్థులకు కిట్స్ పంపిణీ చేసిన ఎమ్మెల్యే ముత్తుముల

గిద్దలూరు (చైతన్యరథం): కొమరోలు పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి విద్యార్థులకు స్టూడెంట్ కిట్స్ పంపిణీ చేశారు. సోమవారం ఉదయం కొమరోలు గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే అశోక్ రెడ్డికి స్థానిక నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. మొదటగా పాఠశాలలోని సరస్వతి దేవి విగ్రహానికి పూలమాల వేసి అనంతరం విద్యార్థులకు పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీపీ, మరియు ముఖ్య నాయకులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## ప్రజలకు అందుబాటులో నాణ్యమైన ఇసుక అందిస్తాం



**- ఉచిత ఇసుక పథకాన్ని ప్రారంభించిన నక్కా ఆనందబాబు**

వేమూరు (చైతన్యరథం): ఏపీలో ఉచిత ఇసుక విధానం అమలు లో భాగంగా వేమూరు నియోజకవర్గం కొల్లూరు మండలం జువ్వలపాలెం స్టాక్ పాయింట్స్ ద్వారా ఉచిత ఇసుక పథకాన్ని మాజీమంత్రి వేమూరు నియోజకవర్గం శాసన సభ్యులు నక్కా ఆనందబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా నక్కా ఆనందబాబు మాట్లాడుతూ... ఎన్నికల్లో ఇచ్చిన హామీలో భాగంగా ఏపీలో ఉచిత ఇసుక విధానం అమలు జరుగుతుంది. వేమూరు నియోజకవర్గం కొల్లూరు మండలం జువ్వలపాలెం స్టాక్ పాయింట్స్ ద్వారా ఉచిత ఇసుక ప్రారంభించటం జరిగింది. నిర్వహణ ఖర్చుల కోసం నామినల్ ధరలు %-% రవాణా, లోడింగ్ ఛార్జీలు మాత్రమే వసూలు చేయడం జరిగింది. గత వైసీపీ ప్రభుత్వ విధానాలతో పేదలు, మధ్య తరగతి ప్రజలకు ఇసుక భారంగా మారింది. పేద, మధ్యతరగతి కోసమే ఉచితంగా ఇసుక అందిస్తున్నామని, సీనరేజీ, రవాణా ఛార్జీలు చెల్లిస్తే చాలని పేర్కొన్నారు. నెరవేరనున్న పేదల సొంతింటి కల-ఊపందుకోనున్న నిర్మాణ రంగం, ఏపీ ప్రభుత్వం ఉచిత ఇసుక పాలసీ తీసుకురావడం అభినందనీయమన్నారు. ఏపీ ప్రభుత్వం తీసుకొచ్చిన ఉచిత ఇసుక విధానం వల్ల సామాన్యుల భారీ ఊరట లభించిందన్నారు. నాణ్యమైన ఇసుక ప్రజలకు అందుబాటులో ఉంచాలన్నదే ప్రభుత్వం విధానమని అన్నారు.

## ఉచిత ఇసుక పాలసీ రాష్ట్ర ప్రగతికి బాట

**- పొలిట్ బ్యూరో సభ్యులు రెడ్డి సుబ్రహ్మణ్యం**



అమరావతి (చైతన్యరథం): ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు పదవి బాధ్యతలు చేపట్టిన తరువాత నేడు ఇసుక పాలసీపై ఒక జీవో విడుదల చేయడం అభినందనీయమని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు రెడ్డి సుబ్రహ్మణ్యం అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ... రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ ఎన్నికల ముందు చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ మేరకు నేడు ఉచిత ఇసుక అందిస్తున్నారని ఆయన తెలిపారు. ఉచిత ఇసుక వల్ల పేదల సొంత ఇంటి కల నెరవేరుతుందని ఆయన అన్నారు. అలాగే భవన నిర్మాణలు ఊపందుకోనున్నాయని చెప్పారు. గత జగన్ ప్రభుత్వం ఇసుక మాఫియా నడిపించి ఒక్క ఇసుకలోనే 50వేల కోట్ల అవినీతికి పాల్పడిందని అన్నారు.

గృహనిర్మాణశాఖ సరఫరా పేరుతో 98 లక్షల టన్నుల ఇసుకను జగన్ అండ్ కో ప్రభుత్వం మింగేసిందని ఆరోపించారు. ఇప్పటి ప్రభుత్వం రాష్ట్ర ప్రగతే ధ్యేయంగా కొత్త పాలసీ తీసుకొచ్చారని చెప్పారు.దీనిపై నిరంతరం విజిలెన్స్ పర్యవేక్షణ చేస్తుందని అన్నారు.

## ఉచిత ఇసుక పాలసీ పట్ల హర్షం వ్యక్తం చేసిన కార్మికులు

**- నిర్మాణ రంగానికి పూర్వవైభవం రావడం ఖాయమన్న జీవీ ఆంజనేయులు**

వినుకొండ (చైతన్యరథం): రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత ఇసుక పాలసీ పట్ల కార్మికులు హర్షం వ్యక్తం చేస్తూ సోమవారం వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు కలిసి ఘనంగా అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కార్మిక సంగం నాయకులు మాట్లాడుతూ... చంద్రబాబునాయుడు ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానం ప్రకారం ఉచిత ఇసుక పాలసీని తీసుకువచ్చి నిర్మాణ రంగానికి పూర్వవైభవం తెచ్చారన్నారు. నిర్మాణరంగంలో ప్రధానమైన ఇసుక ఉచితం చేయడంతో కూలీలకు రేట్లు పెరిగే అవకాశం ఉందన్నారు. వైసీపీ ప్రభుత్వంలో నూతన ఇసుక పాలసీ విధానంతో భవన నిర్మాణ కార్మిక రంగం సంక్షోభంలోకి నెట్టవేయపడిందన్నారు. కార్మిక సంక్షేమం బోర్డు నిధులు వైసిపి ప్రభుత్వం పక్కదారి పట్టించి కార్మికులకు తీరని అన్యాయం చేసిందని ఎమ్మెల్యే వద్ద వాపోయారు. ఐదేళ్ల వైసిపి పాలనలో సంక్షేమ బోర్డు నుంచి కార్మికులకు నిధులు చెల్లింపులు తెలిపారు. వినుకొండ నియోజకవర్గంలో అధిక శాతం కార్మికులు సొంత ఇల్లు లేక ఇబ్బందులు పడుతున్నారని, ఎన్నికలకు ముందు తమరి ఇచ్చిన హామీ ప్రకారం కార్మికులకు ప్రభుత్వం ద్వారా ఇంటి స్థలంతో పాటు ఇంటి నిర్మాణం చేపట్టాలని ఎమ్మెల్యేకి విన్నవించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జివి. ఆంజనేయులు మాట్లాడుతూ ఐదేళ్ల వైసిపి పాలనలో జగన్ రెడ్డి భవన నిర్మాణ కార్మిక రంగానికి అన్యాయం చేశారని అన్నారు. నూతన ఇసుక పాలసీ అంటూ జగన్ రెడ్డి ఇసుకను అమ్మి వేలకోట్లు దోచుకున్నారని విమర్శించారు. ఐదేళ్లపాటు భవన నిర్మాణ కార్మికులకు తీరని అన్యాయం చేశారని, కార్మిక సంక్షేమ బోర్డు నిధులను పక్కదారి పట్టించి వారికి అందవలసిన ప్రయోజనాలను



నిలిపివేసి మోసం చేశాడని అన్నారు. టిడిపి పాలనలో భవన నిర్మాణ కార్మిక రంగంపై ఆధారపడిన 30 లక్షల కుటుంబాలను నాడు ఆదుకోవడం జరిగిందన్నారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారం సీఎం చంద్రబాబు నాయుడు గారు ఉచిత ఇసుక పాలసీ ప్రవేశపెట్టి నిర్మాణ రంగానికి పూర్వవైభవం తెచ్చారన్నారు. కార్మిక సంక్షేమ బోర్డు నుండి అందవలసిన సంక్షేమం ప్రతి కార్మికునికి ఎన్డీఏ ప్రభుత్వంలో అందుతుందని స్పష్టం చేశారు. అలాగే నియోజకవర్గంలోని ఇల్లు లేని ప్రతి పేద కార్మికుడికి నివేశన స్థలంతో పాటు ఇంటి నిర్మాణం చేపట్టడం జరుగుతుందని ఆయన హామీ ఇచ్చారు. కార్యక్రమంలో తాపీ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు, సంద్రపాటి సైదా, బొట్టు శ్రీను, మోతాదు మస్తాన్, మీరావలి గుర్రం ఎల్లమంద పలువురు పాల్గొన్నారు.

## ఉచిత ఇసుక పాలసీ తీసుకురావడంపై హర్షం

**- నెరవేరనున్న పేదల సొంతింటి కల**

**- నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్దయ్య**

మంగళగిరి (చైతన్యరథం): ఏపీ ప్రభుత్వం ఉచిత ఇసుక పాలసీ తీసుకురావడం అభినందనీయమని నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్దయ్య పేర్కొన్నారు. సోమవారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ... ఏపీ ప్రభుత్వం తీసుకొచ్చిన ఉచిత ఇసుక విధానం వల్ల సామాన్యులకు భారీ ఊరట లభించిందని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీని చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన నెల రోజులలోపే అమలలోకి తేచ్చినట్లు చెప్పారు. ఫ్రీ శాండ్ పాలసీ అమలు చేస్తూ జీవో నెంబర్ 43 విడుదల చేయడం బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి, రాష్ట్ర ప్రగతికి బాటలు వేస్తుందన్నారు. నాణ్యమైన ఇసుక ప్రజలకు అందుబాటులో ఉంచాలన్నదే తెలుగుదేశం విధానమని, పారదర్శకత, ముందుచూపుతో ఇసుక పాలసీని రూపొందించడం జరిగిందని పేర్కొన్నారు.

గత జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఇసుక మాఫియాను నడిపిందని మండిపడ్డారు. ఒక్క ఇసుక కుంభకోణం ద్వారానే రూ.50 వేల కోట్లకు పైగా కొల్లగొట్టారని ఆరోపించారు. వైసీపీ నేతలే స్వయంగా ఇసుకాసురు అవతారం ఎత్తి దోచుకున్నారని



అన్నారు. పేదలు ఇల్లు కట్టుకోవడానికి రూ. 5 లక్షలు ఖర్చు అయితే అందులో ఇసుక కొనడానికే రూ. 3 లక్షలు ఖర్చు పెట్టాల్సిన పరిస్థితి ఉండేదని చెప్పారు. గృహ నిర్మాణ శాఖకు సరఫరాల పేరుతో 98 లక్షల టన్నుల ఇసుకను జగన్ అండ్ కో మింగేసినట్లు తెలిపారు. జగన్ బినామీ సంస్థ జేపీ వెంచర్స్ చెల్లించాల్సిన మొత్తం నుంచి రూ. 800 కోట్లు మినహాయించి ప్రజాధానాన్ని ధారదత్తం చేశారన్నారు. వైసీపీ నేతలు మింగేసిన ఇసుకతో దాదాపు పది లక్షలకు పైగా ఇళ్లు కట్టొచ్చంటే వారి అవినీతి ఏ స్థాయిలో చేశారో అర్థం చేసుకోవచ్చన్నారు.

చైతన్యరథం

# నగర ప్రజల సమస్యలు పరిష్కారమే ప్రధాన లక్ష్యం

### - శాసనసభ్యులు ఆదిరెడ్డి వాసు



**రాజమహేంద్రవరం (చైతన్యరథం):** నగర ప్రజల సమస్యల పరిష్కారమే తన ప్రధాన లక్ష్యమని సిటీ శాసనసభ్యులు ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) అన్నారు. సోమవారం నగరంలోని 23వ వార్డులో ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు వార్డు ఇంఛార్జి యిన్నమూరి దీపు, నగర పాలక సంస్థ అధికారులు స్థానిక నాయకులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ సమస్యలపై ప్రజలతో చర్చించి ప్రజల యొక్క సూచనలను పరిగణంలోకి తీసుకోవడం జరుగుతుందన్నారు. గుండు వారి వీధి, వాటర్ వర్క్స్ వీధి, చంద సత్రం వీధిలో తిరిగి ప్రజలకి సమస్యలు తెలుసుకున్నారు. ఇక్కడ ఉన్నటువంటి డ్రైనేజీ సమస్యలు, వీధి దీపాలు, రోడ్డు మరమ్మత్తులు, నీటి కుళాయిలు, మ్యాన్ హెూల్స్ సమస్యలను పరిష్కరిస్తానని తెలియజేశారు. బ్లేడ్ బ్యాచ్, గంజాయి బ్యాచ్ వంటి కార్యక్రమాలు చేయు వారిపై చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. నగరవాసులకు ఎటువంటి సమస్యలు ఉన్న వాటిని పరిష్కరించే దిశగా వారి అభిప్రాయాన్ని తెలుసుకోవడం జరుగుతుందన్నారు. ఏ సమస్య పరిష్కారానికైనా ప్రజల యొక్క మద్దతు కావాలని ఎమ్మెల్యే తెలియజేశారు. వీధులను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మరియు ఎటువంటి ఇబ్బందులు ఉన్న పరిష్కరిస్తామని అలాగే ప్రజలు కూడా బాధ్యతగా ఉంటూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని తెలియజేశారు.

# పోలవరం పాపం జగన్‌రెడ్డిదే

### - రివర్స్ టెండరింగ్ పేరుతో ప్రాజెక్టును గోదాట్లో కలిపేశారు

### - మండిపడ్డ మాజీమంత్రి దేవినేని ఉమా మహేశ్వరరావు




అమరావతి (చైతన్యరథం): పట్టిసీమ నీళ్లతో తిరువూరు, గన్నవరం, నూజివీడు మైలవరం మెట్ట ప్రాంతాలన్నీ కృష్ణ డెల్టా, గోదావరి డెల్టాను తలపిస్తున్నాయి. చింతలపూడి ఎత్తిపోతల పథకం పూర్తయితే.. నందిగామ, మైలవరం, తిరువూరు, నూజివీడు, గన్నవరం, దెందులూరు, చింతలపూడి బెల్ట్ మొత్తం కూడా సస్యశ్యామలం అవుతుందని మాజీమంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు వ్యాఖ్యానించారు. వచ్చే ఐదేళ్లలో ఈ ప్రాజెక్టు పూర్తి చేసి రైతులకు నీళ్లు అందిస్తామని అన్నారు. పోలవరం ప్రాజెక్టును వైసీపీ ప్రభుత్వం సర్వనాశనం చేసిందని, రివర్స్ టెండర్ పేరుతో ప్రాజెక్టును గాలికొదిలేశారని మండిపడ్డారు. కమీషన్ల కక్కుర్తి కోసం ఇష్టానుసారంగా కాంట్రాక్టర్లను మార్చేసి దోపిడికి పాల్పడ్డారని అన్నారు. సకాలంలో పనులు చేపట్టకపోవడంతో ప్రాజెక్టు ఉనికిని దెబ్బతీశారని అన్నారు. పోలవరం పాపం జగన్మోహన్‌రెడ్డిదేనని అన్నారు. అధికారం కోల్పోయిన తర్వాత అంబటి రాంబాబు మతి భ్రమించి మాట్లాడుతున్నాడని, 151 సీట్ల నుంచి 11 సీట్లకు పడిపోయినా ఏమాత్రం జ్ఞానం లేకుండా వైసీపీ నాయకులు ప్రవర్తిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రెండు రాష్ట్రాల్లో పరిష్కారం కానీ సమస్యలు, షెడ్యూల్ 9, 10 ఆస్తులు పంపకాలపై ఏమాత్రం కూడా బాధ్యత తీసుకోకుండా తాడేపల్లి ప్యాలెస్‌లో పరదాలు కప్పుకున్న జగన్మోహన్ రెడ్డికి ఇప్పుడు కడుపు ఉబ్బరం కనబడుతుందని, ఇరు రాష్ట్రాలకు సంబంధించి చీఫ్ సెక్రటరీ స్థాయి అధికారులు రెండు రాష్ట్రాలకు సంబంధించిన అధికారులు ఉన్నత స్థాయి సమావేశంలో చర్చలు జరిపి పరిష్కర మార్గాలు అన్వేషిస్తున్నారని అన్నారు. ఇరు రాష్ట్రాల పరిధిలో ముఖ్యమంత్రి సమస్యల పరిష్కారం కోసం సానుకూలంగా స్పందించి సమావేశాలు నిర్వహిస్తే జగన్మోహన్ రెడ్డికి కడుపు ఉబ్బరం వచ్చిందని, ఐదేళ్ళ రాష్ట్రాన్ని సర్వనాశనం చేసి పోలవరాన్ని విధ్వంసం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## ఎంపి కేశినేని చిన్నిను సన్మానించిన గ్రామ వార్డ్ సచివాలయం ఎంప్లాయిస్ నాయకులు



**విజయవాడ (చైతన్యరథం) :** గ్రామ వార్డ్ సచివాలయ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర కో-ఆర్డినేటర్ ఎమ్.శశిధర్ ఆధ్వర్యంలో పలువురు నాయకులు సోమవారం గురునానక్ కాలనీలోని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం ఎన్టీఆర్‌భవన్‌లో ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని)ను మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి పుస్తకాలు, కలాలు అందించారు. అనంతరం వారితో ఎంపి కేశినేని శివనాథ్ మాట్లా డగా వారి సమస్యలు విన్నవించుకున్నారు. ప్రభుత్వం నుంచి రావాల్సిన నోషనల్ ఇంక్రిమెంట్స్, ప్రమోషనల్ చానల్ ఏర్పాటు గురించి అడగటం జరిగింది. వీటిపై సానుకూలంగా స్పందించిన ఎంపి కేశినేని శివనాథ్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పటం జరిగింది. ఈ కార్యక్రమంలో పూడి హేమంతి, ఎమ్.ఎస్.ఆర్.శాస్త్రి, కమలాకర్, కె.ప్రభు పాల్గొన్నారు.

## రైతులకు మా ప్రభుత్వం అన్ని విధాలుగా సహకారం అందిస్తుంది

### - ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య వెల్లడి



నందిగామ (చైతన్యరథం): రైతులకు ఎన్డీయే కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా సహకారం అందిస్తుందని నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నారు. ఎన్టీఆర్ జిల్లా పెనుగంచిప్రోలు మండలం పొన్నవరం వద్ద శనగపాడు సప్లై ఛానల్ ద్వారా సోమవారం నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. 'గత ప్రభుత్వం హయాంలో రైతులను పట్టించుకోలేదని, కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో అన్ని విధాల ఆదుకుంటామని తెలిపారు. ఖరీఫ్ సీజనుకు నీటిని విడుదల చేయడం ద్వారా సుమారు 1250 ఎకరాలు సాగులోకి వస్తుందని అన్నారు. నీటి విడుదలతో వెంగనాయకుని పాలెం, శనగపాడు, అనాసాగరం పరిధిలోని ఆయకట్టు రైతాంగం హర్షం వ్యక్తం చేశారు.

# కొండపల్లి బొమ్మ గుర్తింపు కోసం కృషి చేస్తా

### - మంత్రి ఎస్. సవిత వెల్లడి




ఎన్టీఆర్ జిల్లా (చైతన్యరథం): ప్రపంచ స్థాయి గుర్తింపు కలిగిన కొండపల్లి బొమ్మల కళాకారులతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బి.సి సంక్షేమ శాఖ, ఆర్థికంగా వెనుకబడిన, బలహీన వర్గాల సంక్షేమ శాఖ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత సోమవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆమె కొండపల్లి బొమ్మల కళాకారుల సమస్యలను స్వయంగా తెలుసుకున్నారు. ఇప్పటికే మైలవరం ఎమ్మెల్యే కృష్ణప్రసాదు వారి సమస్యలను తమ దృష్టికి తీసుకువచ్చారని వెల్లడించారు. కొండపల్లి బొమ్మల కళాకారుల సమస్యల పరిష్కారం కోసం తమ వంతు కృషి చేస్తామని వెల్లడించారు.

అలాగే ఎమ్మెల్యే కృష్ణప్రసాదు ఇప్పటికే చేసిన విజ్ఞప్తి మేరకు కొండపల్లిలోని మహాత్మా జ్యోతిబా పూలే బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ హాస్టల్లో 8,9 తరగతులలో 40 సీట్ల చొప్పున పెంపునకు ఆదేశాలు జారీ చేశారు. ఎమ్మెల్యే కృష్ణప్రసాదు చొరవతో హాస్టల్లో సీట్ల పెంపుదల పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఎన్డీఏ మహాకూటమి నాయకులు, బీజేపీ, జనసేన, టీడీపీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదిక వెబ్ పోర్టల్

### - సామాన్యుడిలా వినియోగించుకున్న రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షుడు ధర్మవరం



నెల్లూరు (చైతన్యరథం): ప్రజల వద్దకే పాలనలో భాగంగా ముఖ్యమంత్రి నాయుడు ఏర్పాటు చేసిన మరో కార్యక్రమం ప్రజా సమస్యల పరిష్కార వేదిక వెబ్ పోర్టల్ అని ఇది సామాన్య ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని టీడీపీ రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షుడు ధర్మవరం సుబ్బారావు వ్యాఖ్యానించారు. సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక వెబ్ పోర్టల్ ప్రారంభించిన సందర్భంగా సోమవారం నెల్లూరు నగరంలోని పలు సమస్యలపై నగర కమిషనర్ దృష్టికి తీసుకొచ్చారు.

నగరంలోని 47 డివిజన్ రాజేంద్రనగర్, నారాయణరావుపేటతో పాటు పలు ప్రాంతాలలో కల్వర్టులు , కాలువలు నిర్మాణాలను గత వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని, దీంతో పారిశుధ్యంతో పాటు కల్వర్టులు గుంతలుగా ఏర్పడి శిథిలావస్థలోకి చేరాయన్నారు. దీంతో ప్రజలు ఆటువైపుగా ప్రయాణించాలంటే భయపడపోతున్నారని, అధికారులు స్పందించి కొత్త కల్వర్టులు, డ్రైనేజ్ కాలువలను నిర్మించాలని కమిషనర్ కి వినతిపత్రం అందజేశారు. అనంతరం ధర్మవరం సుబ్బారావు మాట్లాడుతూ... నెల్లూరు సిటీలో ఒక సామాన్యుడిలా ప్రజా సమస్యల పరిష్కార వేదిక వెబ్ పోర్టల్‌ను వినియోగించుకున్న రాష్ట్ర టీడీపీ నేత ధర్మవరం ఒక కొత్త అనుభూతి కలుగుతుందన్నారు. కచ్చితంగా 1995 సంవత్సరం నాటి ముఖ్యమంత్రిగా చంద్రబాబుని మళ్ళీ చూస్తున్నందుకు చాలా ఆనందంగా ఉందన్నారు. సోమవారం ఉదయం 9 గంటలనుంచి ప్రారంభించింది. జిల్లా కేంద్రాల్లోని కలెక్టరేట్లలో, మున్సిపల్ కార్యాలయాల్లో, మండల కేంద్రాల్లోని తహసీల్దార్ కార్యాలయాల్లో సంబంధిత అధికారులు ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తారు. అర్జీలను ఇచ్చేందుకు తప్పనిసరిగా అధార్, ఫోన్ నంబరు ఇవ్వాలి. దరఖాస్తును ఆన్‌లైన్‌లో నమోదు చేసి సంఖ్య కేటాయిస్తారు. దాని ఆధారంగా సమస్య పరిష్కారం ఏ దశలో ఉందో తెలుసుకునే వీలుంటుంది. ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమాన్ని ఉపయోగించుకొని వారి సమస్యలను తెరపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ గణేష్ కుమార్, అబ్దుల్ రెహమాన్, కలవకుంట భాస్కర్, కోటపాటి రాజా, పద్మాబాయి, సారిక, వీరమల చంద్ర, ఆర్కాట్ కృష్ణ, కంచి కృష్ణ, షేక్ ఏజాజ్, మధు చిలకపాటి, పిల్లా ప్రసాద్, రాధాకృష్ణ, సాయిరాం, షేక్ అబ్దుద్, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# సుప్రీంలో.. నీట్‌పై విచారణ 11కి వాయిదా

నీట్ పేపర్ లీకేజీపై విచారణను సుప్రీంకోర్టు 11కి వాయిదా వేసింది. ఇవాళ విచారణ సందర్భంగా ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. 'పేపర్ లీకైన మాట వాస్తవమే. లీకేజీతో ఇద్దరు విద్యార్థులకే సంబంధం ఉందని అధికారులు అంటున్నారు. కానీ ఎంత మందికి చేరిందన్నది గుర్తించలేదు. అన్నీ జాగ్రత్తగా పరిశీలించాకే తీర్పు ఇస్తాం' అంటూ విచారణను వాయిదా వేసింది. ఈ ఏడాది నీట్ ఎంట్రన్స్ ఎగ్జామ్ మే 5న దేశవ్యాప్తంగా 4,750 కేంద్రాల్లో జరిగింది. దాదాపు 24లక్షల మంది అభ్యర్థులు హాజరయ్యారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ సారి 67మంది విద్యార్థులు 720కి 720 మార్కులు సాధించారు. హరియాణాలోని ఒకే




పరీక్షా కేంద్రానికి చెందిన ఆరుగురు విద్యార్థులకు తొలి ర్యాంక్ వచ్చింది. పరీక్ష పేపర్ లీక్ కావడం సహా పరీక్ష నిర్వహణలో అవకతవకలు జరిగినట్లు వార్తలు వచ్చాయి. దీంతో అనుమానాలు వచ్చాయి. ఇంత మంది టాప్ ర్యాంకును పంచుకోవడం వెనుక గ్రేస్ మార్కులు కారణమని విద్యార్థులు ఆందోళన చేపట్టారు. ఈ క్రమంలోనే సుప్రీం ఆదేశాలతో కేంద్రం 1563 మంది విద్యార్థులకు కేటాయించిన గ్రేస్ మార్కులను రద్దు చేసింది. అనంతరం రీ-టెస్ట్ లేదా గ్రేస్ మార్కులు వదులుకోవాలని నీట్ అభ్యర్థులకు రెండు ఆప్షన్లు ఇచ్చింది కేంద్రం. ఆ తర్వాత జూన్ 23న రీ-టెస్ట్ నిర్వహించి జులై 1న సవరించిన మార్కుల లిస్టును ప్రకటించింది ఎన్‌టీఏ.

## ముంబైలో భారీ వర్షాలు.. స్కూళ్లకు సెలవు



*దేశ వాణిజ్య రాజధాని ముంబై వర్షాలతో చిగురుటాకులా వణుకుతోంది. భారీ వర్షాలతో ఏ వీధి చూసిన వరదనీటితో కనిపిస్తోంది. వర్షాల వల్ల స్కూళ్లు, కాలేజీలకు సెలవు ప్రకటించారు. వర్షపు నీటితో విమాన రాకపోకలకు అంతరాయం కలిగింది. 50 విమానాలను రద్దు చేశారు. ఎయిర్ పోర్టు వచ్చే ముందే సంబంధిత ఫ్లైట్ జర్నీ ఉందో లేదో చెక్ చేసుకోవాలని ప్రయాణికులకు అధికారులు సూచించారు. సోమవారం మధ్యాహ్నం నుంచి భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ అంచనా వేసింది. దాంతో ముందుగా విమాన సర్వీసులను నిలిపివేశారు. అర్ధరాత్రి 2.22 గంటల నుంచి 3.40 గంటల వరకు 27 విమానాలను అహ్మదాబాద్, హైదరాబాద్, ఇండోర్ డైవర్ట్ చేశారు. రైళ్ల రాకపోకలకు అంతరాయం కలుగుతుంది.*



ఆర్మీ కాన్వాయ్‌పై ఉగ్రదాడి..

## ఐదుగురు ఆర్మీ జవాన్లు వీరమరణం

కతువా : జమ్మూ కశ్మీర్లోని కతువా జిల్లాలో ఉగ్రవాదులు మరోసారి రెచ్చిపోయారు. ఆర్మీ కాన్వాయ్‌పై ఉగ్రవాదులు దాడికి పాల్పడ్డగా.. ఈ ఘటనలో ఐదుగురు ఆర్మీ జవాన్లు వీరమరణం పొందగా.. మరో ఆరుగురు గాయపడ్డారు. గాయపడ్డ వారిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. దాడి సమయంలో మాచెడి-కింద్లీ- మల్హర్ రహదారిపై సైనికులు పెట్రోలింగ్ చేస్తున్నారు. ఉగ్రవాదులు మొదట గ్రెనేడ్స్ విసిరారు. ఆ తర్వాత కాల్పులు జరిపారు. వెంటనే సైన్యం తేరుకొని కాల్పులు జరుపగా.. ఉగ్రవాదులు సమీపంలో ఉన్న అటవీ ప్రాంతంలోకి పారిపోయారని అధికారులు తెలిపారు.

ఘటన అనంతరం బలగాలను రంగంలోకి దింపి ఉగ్రవాదుల ఆచూకీ కోసం గాలింపు చేపట్టారు. ఉగ్రవాదులు, భద్రతా బలగాలకు మధ్య కాల్పులు జరుగుతున్నాయి. గత 48 గంటల్లో జమ్మూ ప్రాంతంలో సైన్యంపై దాడి జరుగడం ఇది రెండోసారి. ఆదివారం రాజౌరీ జిల్లా ఆర్మీ క్యాంప్‌పై దాడికి పాల్పడ్డారు. ఈ ఘటనలో ఓ సైనికుడు ప్రానాలు కోల్పోయారు. కుల్గామ్ జిల్లాలో వేర్వేరుగా జరిగిన రెండు ఎన్‌కౌంటర్లలో ఆరుగురు ఉగ్రవాదులు హతమైన విషయం తెలిసిందే. ఈ ఘటన జరిగిన 24గంటల తర్వాత ఉగ్రవాదులు.. సైన్యంపై మరోసారి దాడికి తెగబడ్డారు.

## మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన జార్ఖండ్ మాజీ సీఎం చంపై సోరెన్



రాంచీ: జార్ఖండ్ మాజీ సీఎం చంపై సోరెన్ మళ్లీ మంత్రి అయ్యారు. హేమంత్ సోరెన్ నేతృత్వంలోని సంకీర్ణ ప్రభుత్వం మంత్రి వర్గంలో చోటు దక్కించుకున్నారు. చంపై సోరెన్‌తోపాటు మరో పది మంది నేతలతో మంత్రులుగా జార్ఖండ్ గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ సోమవారం ప్రమాణ స్వీకారం చేయించారు. సీఎం హేమంత్ సోరెన్‌తో సహా 12 మంది సభ్యుల కేబినెట్‌లో కొత్త వారికి చోటు దక్కింది. కాంగ్రెస్‌కు చెందిన జమ్తారా ఎమ్మెల్యే ఇర్ఫాన్ అన్సారీ, మహాగామా ఎమ్మెల్యే దీపికా పాండే సింగ్, జేఎంఎంకు చెందిన లతేహర్ ఎమ్మెల్యే బైదినాథ్ రామ్ మంత్రులుగా సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు.

కాగా, కాంగ్రెస్‌కు చెందిన రామేశ్వర్ ఒరాన్, బన్నా గుప్తాతో పాటు, జేఎంఎంకు చెందిన మిథిలేష్ కుమార్ ఠాకూర్, హఫీజుల్ హసన్, దీపక్ బిరువా, బేబీ దేవి, ఆర్జేడీకి చెందిన సత్యానంద్ భోక్తా తమ మంత్రి పదవులను నిలుపుకున్నారు.

మరోవైపు సోమవారం ఉదయం అసెంబ్లీలో విశ్వాస పరీక్షను హేమంత్ సోరెన్ ప్రభుత్వం నెగ్గింది. అయితే ప్రతిపక్ష సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారు.

## వరదల్లో చిక్కుకుని పర్యాటకుల నరకయాతన



ముంబయి: మహారాష్ట్రని భారీ వర్షాలు వణికిస్తున్నాయి. ఇప్పటికే ముంబయి మహా నగర ప్రజలు వరదలతో తీవ్ర అవస్థలు ఎదుర్కొంటుండగా.. విద్యా సంస్థలకు అక్కడి ప్రభుత్వం సెలవులు ప్రకటించింది. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆదేశాలు జారీ చేసింది. సమస్యాత్మక ప్రాంతాల్లో ఎన్డీఆర్ఎఫ్ బలగాలు మోహరించాయి. అయితే మహారాష్ట్రలోని రాయగఢ్ జిల్లాకి చెందిన ఓ వీడియో ఇప్పుడు నెట్టింట వైరల్‌గా మారింది. పర్యాటక ప్రాంతానికి వెళ్లి ఎంజాయ్ చేద్దామనుకున్న టూరిస్టులు వరదల్లో చిక్కుకున్నారు. అప్పట్లో మరాఠా సామ్రాజ్యానికి రాజధానిగా ఉన్న ఛత్రపతి శివాజీ మహారాజ్ రాయగడ్ కోటకు ఏటా లక్షల సంఖ్యలో సందర్శకులు వస్తుంటారు. ఈ క్రమంలో పర్యాటనకు వచ్చిన టూరిస్టులకు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని వెళ్లే పరిస్థితి ఏర్పడింది. అకస్మాత్తుగా కురిసిన వర్షాలతో రాయ్ ఘడ్ కోటపై నుంచి మెట్ల మార్గాన వరద నీరు రాసాగింది. ఎంతకూ వర్షం తగ్గకపోవడంతో మెట్లపై భారీ వరద ఏర్పడింది. దీంతో పర్యాటకులు పక్కనే ఉన్న ఇనుప రేయిలింగ్ పట్టుకుని ప్రాణాలు కాపాడుకున్నారు. అక్కడ చిక్కుకున్న పర్యాటకులను రోప్ వే ద్వారా సహాయక శిబిరాలకు తరలిస్తున్నారు. భారీ వర్షాల కారణంగా రాయ్‌గడ్ కోటకు వెళ్లే చిత్త దర్వాజా, నానే దర్వాజా వద్ద ప్రవేశ ద్వారాన్ని బారికేడ్లతో మూసేశారు. ఆ ప్రాంతంలో పోలీసు బలగాలు మోహరించారు.

**జనజీవనం అస్తవ్యస్తం..**

ఆదివారం నుంచి రాయ్‌ఘడ్ సహా మహారాష్ట్రలోని అనేక జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. ముంబయిలో పరిస్థితి మరీ దారుణంగా ఉంది. వరదలతో పదుల సంఖ్యలో రైళ్లు రద్దు అయ్యాయి. భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడుతోంది.

## రుతుక్రమ సెలవుల అంశంపై 'సుప్రీం'లో విచారణ..!

ఢిల్లీ : రుతుక్రమ సెలవుల అంశంపై సుప్రీంకోర్టులో సోమవారం చర్చ జరిగింది. ఈ అంశంపై రాష్ట్రాలను సంప్రదించి రుతుక్రమ సెలవుపై నమూనా విధానాన్ని రూపొందించాలని సర్వోన్నత న్యాయస్థానం కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. రుతుక్రమ సెలవుల అంశంపై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్, జస్టిస్ జేబీ పార్దివాలా, జస్టిస్ మనోజ్ మిశ్రా ధర్మాసనం విచారణ జరిపింది. ఈ సందర్భంగా పలు కీలక వ్యాఖ్యలు చేసింది. ఇది కోర్టులు పరిశీలించాల్సిన అంశం కాదని పేర్కొంది. సెలవులు ఇవ్వాలని నిర్ణయిస్తే మహిళలపై వ్యతిరేకంగా మారే అవకాశం ఉంటుందని అభిప్రాయపడింది. సెలవులను తప్పనిసరి చేస్తే కంపెనీలు ఉద్యోగాలు ఇవ్వకుండా పోయే అవకాశం ఉందని.. ఫలితంగా మహిళలు శ్రామికశక్తికి దూరమయ్యే అవకాశం ఉందని పేర్కొంది.

ఇది ప్రభుత్వ విధానపరమైన అంశమని.. దీన్ని కోర్టులు పరిశీలించాల్సిన అవసరం లేదని సీజేఐ జస్టిస్ డీవై చంద్రచూడ్ పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా విద్యార్థినులు, ఉద్యోగులకు రుతుక్రమం సమయంలో నెలవారీ సెలవులు మంజూరు చేసేలా కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశించాలని న్యాయవాది శైలేంద్ర మణి త్రిపాఠి దాఖలు చేసిన పిటీషన్‌పై కోర్టు విచారణ జరిపింది. 2023 మేలో ఇచ్చిన రిప్రజంటేషన్‌పై ఇప్పటి వరకు స్పందన లేదని పిటీషనర్ కోర్టుకు తెలిపారు. అయితే, కేంద్ర స్త్రీ శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ కార్యదర్శి, అదనపు సొలిసిటర్ జనరల్ ఐశ్వర్య భాటి ఎదుట హాజరయ్యేందుకు పిటిషనర్‌కు అనుమతి ఇచ్చింది. ఈ అంశంపై విధాన స్థాయిలో పరిశీలించి.. రాష్ట్రాలను



సంప్రదించిన తర్వాత నిర్ణయం తీసుకోవాలని కేంద్ర కార్యదర్శికి కోర్టు సూచించింది. అలాగే, రుతుక్రమ సెలవుపై ఆదర్శవంతమైన పాలసీని రూపొందించగలరేమో చూడాలని అని పేర్కొంది. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవడానికి ఎలాంటి ఆంక్షలు లేవని స్పష్టం చేసింది. అయితే, ఈ ఏడాది ఫిబ్రవరిలో కోర్టు ఇదే వైఖరిని స్పష్టం చేసింది. మహిళా విద్యార్థినులు, ఉద్యోగులకు రుతుక్రమ సెలవులు కల్పించేలా అన్ని రాష్ట్రాలను ఆదేశించాలని కోరుతూ దాఖలైన పిటీషన్‌పై తిరస్కరించింది. ఇది విధానపరమైన అంశమని తెలిపింది. అయితే, బీహార్, కేరళ రెండు రాష్ట్రాలు మాత్రమే రుతుక్రమ సెలవులు ఇస్తున్నాయని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. అయితే, బీహార్‌లో మహిళా ఉద్యోగులకు రెండు రోజులు, కేరళలో విద్యార్థినులకు మూడు రోజుల రుతుక్రమ సెలవులు ఇస్తున్నారు.

## 15 నిమిషాల్లో రెండుసార్లు మంత్రిగా ఎమ్మెల్యే ప్రమాణం

**భోపాల్**: ఒక ఎమ్మెల్యే 15 నిమిషాల్లో రెండు సార్లు మంత్రి అయ్యారు. రొటీన్‌కు భిన్నంగా విచిత్రంగా మంత్రిగా రెండుసార్లు ప్రమాణ స్వీకారం చేశారు. బీజేపీ పాలిత మధ్యప్రదేశ్‌లో ఈ అసాధారణ సంఘటన జరిగింది. లోక్ సభ ఎన్నికలకు ముందు బీజేపీలో చేరిన కాంగ్రెస్ విజయపూర్ ఎమ్మెల్యే రామ్ నివాస్ రావత్ ను సీఎం మోహన్ యాదవ్ తన మంత్రివర్గంలోకి తీసుకోవాలని నిర్ణయించారు. ఇందుకోసం సోమవారం రాజ్ భవన్ లో ప్రమాణస్వీకార కార్యక్రమం ఏర్పాటు చేశారు. గవర్నర్ మంగూభాయ్ సి. పటేల్.. రామ్ నివాస్ రావత్ చేత ఉదయం 9 గంటల 3 నిమిషాలకు మంత్రిగా ప్రమాణం చేయించారు. అయితే కేబినెట్ మంత్రి బదులు సహాయ మంత్రిగా ఆయన పొరపాటున ప్రమాణస్వీకారం పూర్తి చేశారు. చివరకు జరిగిన పొరపాటును గుర్తించి 15 నిమిషాల తర్వాత కేబినెట్ మంత్రిగా మరోసారి ఆయన ప్రమాణం చేశారు. దీంతో అసాధారణంగా రెండుసార్లు మంత్రిగా ఆయన ప్రమాణ స్వీకారం చేయడంపై విమర్శలు వెల్లువెత్తాయి. అలాగే కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేయకుండా, పార్టీ రాష్ట్ర విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యేగా ఉన్న రావత్ మంత్రిగా ఎలా ప్రమాణ స్వీకారం చేశారంటూ కాంగ్రెస్ నేతలు ప్రశ్నించారు. ఈ మేరకు పిటీషన్ దాఖలు చేసింది.మరోవైపు



మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన రాంనివాస్ రావత్ అనంతరం మీడియాతో మాట్లాడారు. తనను మంత్రిని చేసినందుకు బీజేపీకి కృతజ్ఞతలు తెలిపారు. తనపై ఆరోపణలు చేసే హక్కు కాంగ్రెస్ పార్టీకి లేదన్నారు. 'వాళ్లు (కాంగ్రెస్) నాకు ఏమీ ఇవ్వలేదు. ఈ ప్రభుత్వం నన్ను గౌరవించింది' అని తెలిపారు. అలాగే తన అసాధారణ ప్రమాణ స్వీకారం గురించి ఆయన వివరణ ఇచ్చారు. 'పొరపాటున 'క' పదం మిస్ అయ్యింది. అందుకే రెండుసార్లు ప్రమాణం చేశాను. అరగంటలో రెండుసార్లు ప్రమాణం చేసిన మొదటి మంత్రిని నేనే' అని అన్నారు.